ప్రజాశక్తి

శనివారం 9 సెప్టెంబర్ 2023 | 8 పేజీలు

గుంటూరు | పల్నాడు

సమావేశం.. తూతూమంత్రం..

- శాఖల వారీగా అజెండా లేకుండానే సమావేశాలు
- జెడ్పీ భూములపై హక్కులు ఇవ్వటంపై సభ్యులు అభ్యంతరం
- కల్తీ విత్తన కంపెనీలపై చర్యలేవి : ఎమ్మెల్సీ కెఎస్
- రాజీనామా చేస్తా : తాడికొండ జెడ్‌పిటిసి

మాట్లాడుతున్న మంత్రి అంబటి రాంబాబు, వేదికపై హెనీక్రిస్టినా, ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు

ప్రజాశక్తి–గుంటూరు

ఉమ్మడి గుంటూరు జిల్లా పరిషత్ సర్వసభ్య సమావేశం, స్టాండింగ్ కమిటీ సమావేశాలు తూతూమంత్రంగా జరిగాయి. ప్రతిపాదిత పనులు, జెడ్పీ భూముల లీజులు తప్ప ఇతర శాఖల వారీగా అజెండా అంశాలు లేకుండానే సమావేశాలు జరిపారు. ఇరిగేషన్, విద్య, వైద్య ఆరోగ్యశాఖపై నామమాత్రంగా చర్చించారు. కీలకమైన వ్యవసాయ రంగం అజెండానే లేదు. నీటి పారుదల శాఖ మంత్రి అంబటి రాంబాబు, చీఫ్‌విప్ ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు, ఎమ్మెల్సీలు కెఎస్ లక్ష్మణరావు, చంద్రగిరి ఏసురత్నం, ఎమ్మెల్యే కిలారు రోశయ్య మినహా ఇతర ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు ఎవ్వరూ హాజరు కాలేదు.

మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు

జెడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా అధ్యక్షతన శుక్రవారం జెడ్పీ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. తొలుత గత సమావేశంలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు ఆయా శాఖలు తీసుకున్న చర్యలపై చర్చించారు. బాపట్ల జిల్లా కలెక్టర్ రంజిత్ బాషా, గుంటూరు, పల్నాడు జిల్లాల సంయుక్త కలెక్టర్లు జి.రాజకుమారి, శ్యాంప్రసాద్ హాజరయ్యారు. అమరావతి ఎంపిపి మేకల హనుమంతరావు మాట్లాడుతూ నల్లపాడులోని ప్రతి శుక్రవారం నిర్వహిస్తున్న గొర్రెల మండీ అధికారికమా? అనధికారికమా? తేల్చాలన్నారు. ప్రతి జీవానికి రూ.20 వసూలు చేయాల్సి ఉండగా రూ.100 వసూలు చేస్తున్నారని, అదనంగా వసూలు చేస్తున్నట్లు అధికారుల దృష్టిలో ఉన్నా చర్యలెందుకు తీసుకోలేదని ప్రశ్నించారు. నోటీసులు ఇచ్చామని మార్కెటింగ్ ఏడీ రాజబాబు తెలపగా కొన్నేళ్లుగా ఇలా జరుగుతున్నా ఎందుకు చర్యలు తీసుకోలేదని మంత్రి రాంబాబు ప్రశ్నించారు. చూసి చూడనట్లు ఉంటున్నారని, నోటీసులతో సరిపెడ తారా? అని అన్నారు. అధికారికమైతే మండీలో కార్యకలాపాలను సంబంధిత అధికారులు నియంత్రించాలని ఆదేశించారు. ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ కాకుమాను గురుకుల పాఠశాలలో నీటి సమస్య తీర్చటానికి రూ.9 లక్షలు మంజూరైనా పనులు ప్రారంభించటంలో తీవ్ర జాప్యం నెలకొందన్నారు. పల్నాడు జిల్లాలో ఉపాధ్యాయులను గుంటూరు పరిసర ప్రాంతాలకు డెప్యుటేషన్ చేయటం వల్ల పల్నాడు ప్రాంతంలో టీచర్ల కొరత ఏర్పడుతోందని, డిప్యుటేషన్లు వేయొద్దని కోరారు.

వరికి నీరు ఇవ్వలేము...

ఇరిగేషన్‌పై జరిగిన చర్చలో మంత్రి అంబటి రాంబాబు మాట్లాడుతూ నాగార్జున సాగర్ రైట్ కెనాల్ పరిధిలోని ఆయకట్టుకు ఈ ఏడాది వరికి నీరు ఇవ్వలేమని తెలిపారు. సాగర్, శ్రీశైలంలో తగిన నీటి నిల్వలు లేవన్నారు. గత వందేళ్ల కంటే తక్కువ వర్షపాతం గత నెల ఆగస్టులో నమోదైందన్నారు. ప్రస్తుత

▶ 2లో

విద్యార్థులకు శిక్షలు సరికాదు

- హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులతో జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి
- యూపీ తరహా ఘటనలు జరగనివ్వొద్దు
- ఎస్‌సీఈఆర్‌టీ స్టేట్ నోడల్ ఆఫీసర్ సోమశేఖర్ బ్రహ్మనందం

ప్రజాశక్తి–గుంటూరు

విద్యాహక్కు చట్టం–2009లోని సెక్షన్17 మేరకు విద్యార్థులకు భౌతిక శిక్షల నివారణపై ప్రధానోపాధ్యాయులకు, ఉపాధ్యాయులకు, ప్రిన్సిపాల్స్‌కు ఒక రోజు అవగాహన కార్యక్రమం కలెక్టరేట్‌లోని ఎస్ఆర్.శంకరన్ సమావేశ మందిరంలో శుక్రవారం నిర్వహించారు. శుక్రవారం నేషనల్ కమిషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ (ఎన్‌సిపీసీఆర్) ఆదేశాల మేరకు స్టేట్ కమిషన్ ఫర్ ప్రొటెక్షన్ ఆఫ్ చైల్డ్ రైట్స్ (ఎస్‌సిపీసీఆర్) జిల్లా స్థాయిలో డిఇఒ పి.శైలజ అధ్యక్షతన నిర్వహించిన వర్క్‌షాప్‌లో ఎన్‌సిపీసీఆర్ సౌత్రన్ స్టేట్స్ ప్రోగామ్ కన్వీనర్ చిట్టిబాబుతో కలసి కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ రాజ్యాంగంలో పొందుపరచిన బాలల హక్కుల గురించి ప్రతి ఉపాధ్యాయుడు తెలుసుకోవాలన్నారు. గతంలో ఉపాధ్యాయులు విద్యార్థులను మందలిస్తే దానికి అర్థం వుండేదని, తల్లితండ్రులు కూడా పిల్లల భవిష్యత్తు గురించే ఉపాధ్యాయులు మందలించారని అనుకునేవారని అన్నారు. కాని ఇప్పుడు ఉపాధ్యాయులకు కొన్ని సవాళ్లు వచ్చాయని, పిల్లలు తప్పు చేస్తే దండన ఒక్కటే పరిష్కారం కాదని, ఇప్పటి పిల్లల్లో మానసిక స్థైర్యం తగ్గి విపరీతమైన చర్యలకు క్షణికావేశంలో ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని చెప్పారు. ఉపాధ్యాయులు కానీ, ప్రభుత్వ అధికారులు కానీ తమపై ఉన్న ఒత్తిడిని విద్యార్థులపై, సబార్డినేట్ ఉద్యోగులపై చూపించడం భావ్యం కాదన్నారు. పిల్లలకు సంబంధించిన విషయాల్లో వారిని ఎడ్యుకేట్ చేయాలని, వారికి చదువుతో పాటు సంస్కారం నేర్పించాలని సూచించారు. మానవత్వంతో కూడిన విలువలు నేర్పించాలన్నారు. ఉపాధ్యాయులు ఇవన్నీ చేస్తూ కూడా బాలలకు రాజ్యాంగం కల్పించిన హక్కులను దృష్టిలో పెట్టుకోవాలన్నారు.

ఎస్‌సీఈఆర్‌టీ స్టేట్ నోడల్ ఆఫీసర్ చైల్డ్ రైట్స్ సోమశేఖర్ బ్రహ్మానందం మాట్లాడుతూ ఉత్తరప్రదేశ్‌లో జరిగిన సంఘటనను వివరిస్తూ మన పాఠశాలల్లో ఇలాంటివి జరగకుండా చూడాలన్నారు. విద్యార్థులకు గుడ్ టచ్, బ్యాడ్ టచ్‌లపై అవగాహన కల్పించాలని, పిల్లలను ఎక్కడబడితే అక్కడ తాకకూడదని, తల్లితండ్రులకు చెప్పలేని విషయాలు స్నేహితులకు చెబుతారని, అదే విధంగా

▶ 2లో

గుంటూరులో నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతున్న గుర్రం జాషువా విజ్ఞాన కేంద్రం మేనేజింగ్ ట్రస్టీ పాశం రామారావు

కళ ప్రజల కోసమని నిరూపించిన రాజారావు

- ప్రజానాట్య మండలి వ్యవస్థాపకులు గరికపాటి రాజారావు సాహిత్య కృషిని ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- వర్ధంతి సందర్భంగా పలుచోట్ల ఘన నివాళులు

8 లో

16,17 తేదీల్లో ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర గర్ల్స్ కన్వెన్షన్

జయప్రదం కోసం ప్రముఖుల ద్వారా కరపత్రం ఆవిష్కరణ

పేజీ 8

విద్యుత్ బిల్లుల భారం.. చెల్లించలేక సతమతం

ఆగస్టు నుంచి మరింత షాక్

4 లో

బడి బయట బాలల భిక్షాటన

ప్రజాశక్తి – ప్రత్తిపాడు

బడి బయట పిల్లలను గుర్తించి వారిని బడిలో చేర్పించాలనే అధికారుల ఆదేశాలు మాటలకే పరిమితమయ్యాయి. 2005 సెప్టెంబర్ నుంచి 2018 ఆగస్ట్ మధ్య జన్మించిన పిల్లలందరు విద్యాసంస్థల్లో ఉండాలని, ఒక్కరు కూడా బయట ఉన్నా తాను రాజీనామా చేస్తానని పాఠశాల విద్య ముఖ్యకార్యదర్శి ప్రవీణ్‌ప్రకాష్ ఇటీవల ప్రకటించారు. అయితే నియోజకవర్గ కేంద్రమైన ప్రత్తిపాడులో బాలికలు ప్రతిరోజూ ఐదుగురు బాలికలు ప్రధాన సెంటర్‌లో భిక్షాటన చేస్తున్నారు. మరో 15 మంది పిల్లలు ఇళ్ల వెంట తిరుగుతూ భిక్షాటన చేస్తుంటారు. అయినా ఎవరూ పట్టించుకోవడం లేదు. బడిబయట పిల్లల్ని మొత్తం గుర్తించి పాఠశాలల్లో చేర్చాలనే లక్ష్యంతో ప్రభుత్వం గ్రాస్ ఎన్‌రోల్‌మెంట్ రేషియో (జిఇఆర్)ను చేపట్టింది. ఈనెల నాలుగో తేదీలోపు ఈ ప్రక్రియ పూర్తి చేయాలని నిర్దేశించింది. అయితే అక్షరాస్యతా దినోత్సవం రోజైన శుక్రవారం కూడా ప్రత్తిపాడులో చిన్నారుల భిక్షాటన గమనార్హం.

విద్యార్థినులకు దుస్తులు అందజేస్తున్న కాకుమాను జోజప్ప

40 మంది విద్యార్థినులకు దుస్తులు

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

ఎంటిఎంసి పరిధిలోని వడ్డేశ్వరం జెడ్పీ హైస్కూల్‌లో శుక్రవారం ప్రపంచ అక్షరాస్యత దినోత్సవాన్ని ఉపాధ్యాయులు పి.బుజ్జిబాబు అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం పాఠశాల గణితం ఉపాధ్యాయులు కాకుమాను జోజప్ప రూ.31 వేలతో 40 మంది ఇంటర్ విద్యార్థినులకు రెండు జతల దుస్తులను అందజేశారు. అనంతరం డ్రాయింగ్ పోటీల్లో విజేతలకు బహుమతులను ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు రామచంద్రారెడ్డి, టి.ఆనందరావు, శ్రీనివాసరావు, సుందర్‌రాజు పాల్గొన్నారు.

కాకర్ల నరసింహారావుకు నివాళి

ప్రజాశక్తి - పెదకాకాని రూరల్

కాకర్ల నరసింహారావు వర్ధంతి సభ స్థానిక శంకర్ కంటి ఆస్పత్రి ఆటోస్టాండ్ వద్ద శుక్రవారం నిర్వహించారు. ఆయన చిత్రపటానికి ఎఐఆర్‌టిడబ్ల్యూఎఫ్ జిల్లా కార్యదర్శి ఎన్.శివాజి పూలమాలలేసి నివాళులర్పించారు. యూనియన్ అధ్యక్షునిగా నరసింహారావు సుదీర్ఘకాలం పని చేశారని, ఎన్నిఒడిదుడుకులు వచ్చిన అంకితభావంతో పని చేశారని గుర్తు చేశారు. ఆటో యూనియన్ జిల్లా గౌరవ అధ్యక్షులు షేక్ మస్తాన్‌వలి అధ్యక్షత నిర్వహించిన సభలో పూర్ణ రెడ్డి, ఎస్.చిన్న సుబ్బారావు, పి.శ్రీనివాసరావు, పి.కిరణ్, టి.నాగయ్య, టి.శివయ్య, వి.యేసు, బి.సాంబయ్య పాల్గొన్నారు.

వాసవి క్లబ్ రీజియన్ సమావేశం

ప్రజాశక్తి-తెనాలి

స్థానిక గీతా మందిరంలో శుక్రవారం వాసవి క్లబ్ రీజియన్ సమావేశం జరిగింది. రీజియన్ చైర్‌పర్సన్ బ్రహ్మాప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో విసిఐ ఆఫీసర్ తుమ్మల సాయినాగభూషణం ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. క్లబ్ తరఫున నిర్వహిస్తున్న పలు సామాజిక సేవా కార్యక్రమాలు, భవిష్యత్ కార్యాచరణపై చర్చించారు. రీజయన్ చైర్మన్ బ్రహ్మాప్రసాద్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహించిన కార్యక్రమంలో పాస్ట్ డిస్ట్రిక్స్ గవర్నర్ ఎం.వెంకటేశ్వరరావు, బి.లక్ష్మీకుమారి, సిహెచ్ నాగేంద్రం, గోనుగుంట్ల జయంత్, కొణిజేసి సుధీర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బ్రహ్మాప్రసాద్‌ను సత్కరించారు.

విద్యార్థులకు శిక్షలు సరికాదు

(మొదటి పేజీ తరువాయి)

ఉపాధ్యాయులకు చెప్పుకోవాలనే భరోసా వారికి కల్పించాలని అన్నారు. పిల్లల చట్టాలు చాలా బలంగా ఉన్నాయని, ప్రతి స్కూల్‌లో కంప్లయింట్ బాక్స్ పెట్టాలని, ప్రాతి 15 రోజులకు ఒకసారి మహిళా పోలీసు, ఎన్ఎన్ఎంలు కలసి ఓపెన్ చేసి వచ్చిన ఫిర్యాదులను, ఎంఇఒ, డిఇఒలకు పంపాలన్నారు. భౌతికంగా, మానసింగా హింసించరాదని, అశ్లీల దశ్యాలు చూపరాదని అన్నారు. పిల్లల్ని చిరునవ్వుతో పలకరించాలన్నారు. కార్యక్రమంలో ఎస్‌సిఈఆర్‌టి, పీఈపీ, హెచ్ఒడి డాక్టర్ హేమరాణి, ఆర్‌జెడి సుబ్బారావు, డిప్యూటీ డిఈఓ పి.వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

సమావేశం.. తూతూమంత్రం..

(మొదటి పేజీ తరువాయి)

పరిస్థితుల్లో ఆరుతడి పంటలకే నీరిస్తామని, వారాబందీ విధానంలో విడుదల చేస్తామని అన్నారు. దీనిపై సమగ్రంగా చర్చించి, త్వరలోనే ఎప్పటి నీరు ఇస్తాం, ఏయే పంటలు వేసుకోవాలో ప్రకటిస్తామని చెప్పారు. కాగా కృష్ణా పశ్చిమ డెల్టాలో కొంత మెరుగ్గా ఉందన్నారు. కెడబ్ల్యూడి పరిధిలో ఖరీఫ్‌కు నీరు ఇస్తామని, ఈ విషయాన్ని రైతులకు ప్రజాప్రతినిధులు వివరించాలని కోరారు. ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ గుంటూరు ఛానల్ విస్తరణకు, వరికెపూడిశెలకు నిధులు విడుదల చేయాలని కోరారు. ఈ రెండు ప్రాజెక్టులో ఉమ్మడి గుంటూరు జిల్లాలో ప్రజల చిరకాల కోరికని చెప్పారు. గుంటూరు ఛానల్ విస్తరణకు భూసేకరణ నోటిఫికేషన్ కూడా విడుదలైనా నిధుల్లేక ఆగిందన్నారు. వరికెపూడిశెలకు కేంద్రం అటవీ శాఖ నుండి అనుమతి వచ్చినందుకు నిధులు విడుదల చేసి పనులు ప్రారంభించాలన్నారు. దీనిపై మంత్రి మాట్లాడుతూ ఈ రెండు ప్రాజెక్టులకు నిధులు విడుదలయ్యేలా కృషి చేస్తానన్నారు.

కల్తీ విత్తనాలకు కేంద్రంగా గుంటూరు

గుంటూరు జిల్లా కల్తీ విత్తనాలకు కేంద్రంగా మారిందని, ఆయా విత్తనాలు తయారు చేసే వారు, డీలర్లపై సరైన చర్యలు తీసుకోకపోవటం వల్ల యథేచ్ఛగా కొనసాగుతున్నాయని, 30 ఏళ్లుగా ఇదే పరిస్థితి నెలకొన్నదని సభ్యులు అన్నారు. క్రోసూరు, అచ్చంపేటలో కల్తీ విత్తనాల అంశాన్ని గత సమావేశంలో ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు ప్రస్తావించిగా, దానికి వ్యవసాయ శాఖ తీసుకున్న చర్యలపై చర్చించారు. శాస్త్రవేత్తలను పంపించి పంట పరిశీలన చేయించారని, కల్తీ ఉన్నట్లు తేలిందని, పరిహారం ఇవ్వాలని కంపెనీకి నోటీసులు ఇచ్చినట్లు అధికారులు తెలిపారు. దీనిపై లక్ష్మణరావు స్పందిస్తూ పరిహారం సంగతి అటుంచితే కంపెనీపై చర్యలు ఏమి తీసుకున్నారని ప్రశ్నింగా అధికారుల నుండి సమాధానం లేదు. చర్యలు తీసుకోకపోవటం వల్ల ఇలాంటి ఘటనలు వెలుగు చూసినప్పుడుల్లా కొంత పరిహారం చెల్లించి తప్పించుకుంటున్నారన్నారు. కల్తీ ఇండస్ట్రీకి గుంటూరు కేంద్రంగా మారిందన్నారు. ఉమ్మారెడ్డి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ పరిహారం చెల్లించి, కంపెనీలు అంతకు మూడు రెట్లు రైతుల నుండి సంపాదించుకుంటున్నాయన్నారు. కంపెనీలు కల్తీ చేయటంలో ట్రెండ్ అని అన్నారు. అచ్చంపేట జెడ్పీటిసి మాట్లాడుతూ జెనెటిక్ పరీక్షలో దిగుబడి చూపిందచదని, కావున ఆ పరీక్షను ప్రామాణికంగా తీసుకోకూడదన్నారు. జెనెటిక్ పరీక్షలో లోపాలను అడ్డం పెట్టుకొని కంపెనీలు తప్పికుంటున్నాయని చెప్పారు.

జెడ్పీ భూములపై హైడ్రామా..

ఆక్రమిత జెడ్పీ భూములపై హక్కులు కల్పించటంపై సమావేశంలో హైడ్రామా నడిచింది. పలువురు సభ్యులు దీనిపై తొలుత జరిగిన స్టాండింగ్ కమిటీ సమావేశాల్లో, సర్వసభ్య సమావేశంలోనూ అభ్యంతరం వ్యక్తం చేశారు. పొన్నూరులో సర్వే నంబర్ 388/3లో గల 0.71 సెంట్ల జెడ్పీ భూమిలో 287 చదరపు మీటర్ల భూమిని పరస్పర మార్పిడి ప్రాతిపదికన నలుగురు రైతులు వారి భూముల్లోకి వెళ్లటానికి దారి ఇవ్వాలని ప్రతిపాదించారు. జెడ్పీ భూమికి ప్రత్యామ్నాయంగా రైతుల భూమిని ఇస్తున్నట్లున్నట్లు చెప్పారు. అయితే దీనిపై పొన్నూరు జెడ్పీటిసి అభ్యంతరం వ్యక్తం చేయగా, ఎమ్మెల్యే దీనిలో అభ్యంతరం లేదన్నారు. రైతులు ఆయా భూముల్లో పంటలు వేయట్లేదని, భవిష్యత్‌లో రియల్ ఎస్టేట్ వ్యాపారం చేస్తారామోనని జెడ్పీటిసి అన్నారు. దీనిపై మంత్రి కలుగచేసుకొని జెడ్పి భూమికి ప్రత్యామ్నాంగా రైతుల భూమి ఇస్తున్నప్పుడు ఇబ్బంది ఏంటని ప్రశ్నించారు. సత్తెనపల్లిలో కూడా 40 ఏళ్ల క్రితం జెడ్పికి చెందిన 1.10 ఎకరాల్లో సుమారు 46 మంది నివాసం ఉంటున్నారని, వారికి హక్కులు కల్పించాలని కోరారు. అయితే మార్కెట్ వ్యాల్యూ, రిజిస్ట్రేషన్ వ్యాల్యూ ప్రకారం ధరను వారు చెల్లించే పరిస్థితి లేదని, కావున ఏదో ఒక రేటు జెడ్పీ నిర్ణయించాలని కోరారు. ఈ రెండు ప్రతిపాదనలు ఆమోదించాలని కోరారు. అనంతరం అజెండాలో అంశాలను అన్నీ ఆమోదించినట్లు సిఇఒ ప్రకటించినా, జెడ్పీ చైర్‌పర్సన్ దీనిపై ఎలాంటి ప్రకటనా చేయలేదు.

భట్టిప్రోలు పిహెచ్‌సి వైద్యుడు సరెండర్..

వైద్య ఆరోగ్యశాఖపై జరిగిన చర్చలో భట్టిప్రోలు జెడ్పీటిసి ఉదయ భాస్కరి భట్టిప్రోలు పిహెచ్‌సిలో ఒక వైద్యుడు ప్రతి రోజూ మద్యం సేవించి హాస్పిటల్‌కు వస్తున్నాడని, మహిళలతో అసభ్యంగా ప్రవర్తిస్తున్నాడని తెలిపారు. దీనిపై సదరు డాక్టర్‌ను ప్రభుత్వానికి సరెండర్ చేస్తున్నట్లు బాపట్ల డిఎంఅండ్‌హెచ్ఒ తెలిపారు. కాగా బాపట్ల కలెక్టర్ స్పందిస్తూ వెంటనే ఫైల్ పెట్టాలని ఆదేశించారు. ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ కొత్త వైద్య శాలలు నిర్మించినా, వైద్యుల్ని ఏర్పాటు చేసినా వారు సమయానికి ఆసుపత్రిలో ఉండకపోతే ప్రజలకు ఎలాంటి ఉపయోగం ఉండదన్నారు. ప్రజలకు నమ్మకం కలిగించే విధంగా ప్రభుత్వ వైద్య వ్యవస్థ అభివృద్ధి చెందాలన్నారు. పిహెచ్‌సిల్లో వైద్యులు అందుబాటులో ఉండాలన్నారు.

మాట్లాడుతున్న కిలారు వెంకట రోశయ్య, చంద్రగిరి ఏసురత్నం

రాజీనామా చేస్తా : తాడికొండ జెడ్‌పిటిసి

కాగా విద్యారంగంపై చర్చ ప్రారంభం కాగానే తాడికొండ జెడ్పీటిసి గుడిమెట్ల జ్యోతి ఒక్కసారిగా సభలో తన సీటులో నుంచి లేచి మండలంలో గడ గడపకూ మన ప్రభుత్వం ఇతర ఏ కార్యక్రమానికి తనను ఆహ్వానించట్లేదని వ్యక్తం చేశారు. తాను తన పదవికి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు. ఆ వెంటనే రొంపిచర్ల ఓబులురెడ్డి మాట్లాడుతూ మా మండలంలోనూ ఇదే పరిస్థితి ఉందన్నారు. దీనిపై మంత్రి రాంబాబు స్పందిస్తూ సమస్యలు మాట్లాడదామని, రాజీనామా ఏమీ వద్దని సర్దిచెప్పే ప్రయత్నం చేశారు. కానీ తాడికొండ జెడ్పీటిసి సభలో నుండి బయటకు వచ్చేశారు. అనంతరం ఆమె మీడియాతో మాట్లాడుతూ ఒక జెడ్పీటిసిగా తనకంటూ ఒక గుర్తింపు ఉండాలని, కానీ ఎలాంటి గుర్తింపూ లేని కారణంగా రాజీనామా చేస్తున్నట్లు చెప్పారు. జెడ్పిటిసిలకు ప్రోటోకాల్ పాటించిన అధికారులపై చర్యలు తీసుకోవాలని కోరారు.

అభివృద్ధి పనుల పురోగతిని తెలియజేయాలి

స్టాండింగ్ కమిటీ సమావేశాల్లో జెడ్పీ చైర్‌పర్సన్ హెనీ క్రిస్టినా

ప్రజాశక్తి-గుంటూరు

జెడ్పీ నిధులతో మండలాల్లో కేటాయించిన పనుల పురోగతిని ఎప్పటికప్పుడూ తెలియ చేయాలని జెడ్పీ చైర్‌పర్సన్ కత్తెర హెనీ క్రిస్టినా అన్నారు. శుక్రవారం జెడ్పీ చైర్‌పర్సన్ అధ్యక్షతన ఆమె ఛాంబర్‌లో 1, 2, 4, 7 స్థాయి సంఘ సమావేశాలు జరిగాయి. ఈ సందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ మంజూరైన పనులు త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. అప్పుడే కొత్త పనులు మంజూరు చేయటానికి అవకాశం ఉంటుందన్నారు. కానీ మంజూరైన పనులు పురోగతి ఏవిధంగా ఉందో అసలు సమాచారం ఉండట్లేదన్నారు. మూడేళ్ల క్రితం అప్పగించిన పనులు కూడా పూర్తి కానివి ఉన్నాయన్నారు. గుంటూరు జెడ్పీటిసి తుమ్మల సుబ్బారావు మాట్లాడుతూ జొన్నలగడ్డ జెడ్పీ హైస్కూల్‌కు ప్రహరీ గోడ లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారని, తక్షణమే మంజూరు చేయాలని కోరారు. ఫిరంగిపురంలోని కోనేరులో నీరు ఉపయోగించుకునేందుకు వీలుగా కోనేరులో జంగిల్ తీసివేయించాలని ఆ మండల జెడ్పీటిసి కోరారు. గత సమావేశంలోనే ఈ అంశాన్ని ప్రస్తావించినా మంజూరు కాలేదన్నారు. శిథిలావస్థలో ఉన్న నుదురుపాడు నీళ్ల ట్యాంక్ స్థానంలో కొత్తది నిర్మించాలని కోరారు. ఆగస్టు 15 సందర్భంగా జెండా ఆవిష్కరణకు తనను ఆహ్వానించినా తాను అక్కడికి వెళ్లేలోపే జెండా ఆవిష్కరణ చేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కొమ్మూరు-కాకుమాను రహదారిని తీవ్రంగా దెబ్బతిన్నదని, మరమ్మత్తులు చేయించాలని కాకుమాను జెడ్పీటిసి కోరారు. వైస్ చైర్మన్ శొంటిరెడ్డి నర్సిరెడ్డి అధ్యక్షతన నిర్వహించిన 3వ స్థాయి సంఘంలో వ్యవసాయం గురించి, తెనాలి జెడ్పీటిసి పిల్లి ఉమాప్రణతి అధ్యక్షతన జరిగిన 5వస్థాయి సంఘంలో స్త్రీ, శిశు సంక్షేమం గురించి, వైస్‌చైర్‌పర్సన్ బత్తుల అనురాధ అధ్యక్షతన జరిగిన 6వ స్థాయి సంఘంలో సాంఘిక సంక్షేమం గురించి చర్చించారు.

సమావేశంలో మాట్లాడుతున్న జెడ్పీ చైర్‌పర్సన్, ఇతర సభ్యులు, అధికారులు

సాగును సంక్షోభంలో నెట్టేసిన ప్రభుత్వం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

వ్యవసాయ రంగాన్ని వైసిపి ప్రభుత్వం సంక్షోభంలోకి నెట్టేసిందని మాజీ మంత్రి ఆలపాటి రాజేంద్రప్రసాద్ ఆరోపించారు. గుంటూరులోని టిడిపి జిల్లా కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. ఆర్‌బికేల ద్వారా విత్తనాలు, ఎరువులు ఇస్తున్నామని గొప్పగా చెబుతున్న ప్రభుత్వం రైతులకు ఎంత మేరకు సరఫరా చేసిందో శ్వేతపత్రం విడుదల చేయాలన్నారు. రైతులకు అవసమైన సరుకులో 10 శాతం కన్నా తక్కువ ఎరువులు, విత్తనాలు అందించి ఆర్‌బికే వ్యవస్థ గొప్పగా ఉందని చెప్పుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. నష్టపోయిన పంటకు బీమా ఉండదు.. పంటకు మద్దతు ధర రాదు.. కనీసం మద్దతు ధర కూడా ఇవ్వలేరు.. రైతుల కోసం రూ.3 వేల కోట్లతో ధరల స్థిరీకరణ నిధి హామీ ఏమైందని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. సబ్సిడీ మీద విత్తనాలు ఇస్తామంటూ ఉత్తుత్తి ప్రకటనలకే చేస్తున్నారని రైతులకోసం ప్రభుత్వం ఇచ్చే హామీలు నీటి మూటలుగా మారిపోయాయన్నారు. రైతులు అకాల వర్షాలతో పంట దెబ్బతింటే నష్టపరి హారాన్ని సకాలంలో ఇవ్వలేని దుస్థితి నెలకొందన్నారు. కరువు వచ్చి రైతులు అయోమయంలో ఉంటే ప్రత్యా మ్నాయ పంటల గురించి సూచనలిచ్చేవారే కరవుయ్యారని విమర్శించారు. అకాల వర్షాలతో పంటలు దెబ్బతిని ఆత్మహత్యలకు పాల్పడుతుంటే చోద్యం చూస్తూ కూర్చో వడం ఏమిటని విమర్శలు గుప్పించారు. రైతుల గురించి ప్రతిపక్షాలు ప్రశ్నిస్తే అక్రమ కేసులు బనాయిస్తున్నారని, వ్యవసాయ, నీటిపారుదల శాఖలపై తగిన సమీక్షలు లేవని అన్నారు. ఎగువ ప్రాంతాల నుంచి నీటిని తెప్పించుకోలేని దుస్థితిలో మంత్రులున్నారని అన్నారు. కేసీఆర్‌తో ఇప్పటి వరకు మిగులు బకాయిలు గురించి సిఎం జగన్ చర్చించలేదన్నారు.

గుంటూరులో మరమ్మతులతో నేడు విద్యుత్ నిలిపివేత

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గుంటూరులో మరమ్మతుల దృష్ట్యా రెండో శనివారం పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోనుంది. ఆటో నగర్ ఉప-కేంద్రం పరిధిలో శనివారం ఉదయం 9 గంటల నుండి మద్యాహ్నం 12 వరకు వాటర్ టాంక్ రోడ్ ,లారీ స్టాండ్ రోడ్ హెూటల్ ఏరియా వినియోగదారులకు విద్యుత్ అంతరాయం కలుగుతుందని డిఈ పిహెచ్ ఖాన్ తెలిపారు. అలాగే, ఆర్‌టిసి కాలనీ సబ్ స్టేషన్ పరిధిలో నందివెలుగు రోడ్డు, జియాఉద్దీన్ నగర్,గాంధీ నగర్, నవభారత్‌నగర్, రాఘవనగర్‌లో ఉదయం 8 గంటలనుంచి మధ్యాహ్నం ఒంటిగంట వరకు తెలిపారు. బాలాజీనగర్ పరిధిలో ఉదయం 8 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఈ క్రింది ప్రాంతములలో లక్ష్మీ నగర్, ప్రగతి నగర్, యాదవుల బజార్, బాలాజీ నగర్ ఏడవ లైన్ నుండి 11 లైన్ వరకు విద్యుత్ సరఫరా లో అంతరాయం కలుగునని తెలిపారు. రూరల్ పరిధిలో రెడ్డిపాలెం, శారదాకాలనీ, ఆధిత్య నగర్, భాష్యం స్కూలు, ఇన్నర్ రింగ్ రోడ్డు, హిమనీనగర్, పోస్టల్ కాలనీ, వేళంగిని నగర్ తదితర ప్రాంతాల్లో ఉదయం 8 గంటల నుంచి ఒంటి గంట వరకు సరఫరా నిలిపివేస్తున్నట్టు డిఈ టి.సుబ్బారాయుడు తెలిపారు.

రాత్రి వేళల్లో ఎస్పీ ఆకస్మిక తనిఖీలు

ప్రజాశక్తి-గుంటూరు సిటీ

రాత్రి వేళలో పని చేసే పోలీస్ శాఖ సిబ్బంది పనితీరును గమనించేందుకై గురువారం రాత్రి జిల్లా ఎస్పీ ఆరిఫ్ ఆఫీజ్ అర్ధరాత్రి ఆకస్మిక తనిఖీలు నిర్వ హించారు.

రాత్రి సమయంలో విధులు నిర్వహించే సిబ్బందితోపాటు పెట్రో లియంలో వాహనాలులో తిరిగే సిబ్బందిని వైర్లెస్ సెట్లు ద్వారా సంప్రదింపులు జరిపారు. నగరంలో రాత్రివేళలా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగ కుండా గస్తీ ముమ్మరం చేస్తూ అప్ర మత్తంగా ఉండాలన్నారు.అర్ధరాత్రి సమ యాల్లో తిరిగే వారిని విచారించి, అనుమానితులు ఎవరైనా ఉంటే వారిని స్టేషన్ కు తీసుకొచ్చి ,విచారించి, చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో పాతగుంటూరు సి.ఐ సుబ్బా రావుతోపాటు లాలాపేటలో రాత్రి విధులు నిర్వహిసున్న యస్ ఐ అమర వర్ధన్ పాల్గొన్నారు.

కాల్వలో మృతదేహం

ప్రజాశక్తి-దుగ్గిరాల

కష్ణా పశ్చిమ డెల్టా ప్రధాన కాలువ బకింగ్హాం కెనాల్ లో స్థానిక పాత లాకుల వద్ద శుక్రవారం మృత దేహాన్ని గుర్తించారు. మంగళ గిరి రూరల్ మండలం పెద వడ్లపూడి గ్రామానికి చెందిన దిండు వెంకటరత్నం (60) బుధవారం రేవేంద్రపాడు గ్రామం వద్ద కాలువలో పడ్డాడు. దీనితో కుటుంబ సభ్యులు ఎన్ డి ఎఫ్ బందం మృతదేహం కోసం గాలిస్తుండగా ఇక్కడ గుర్తించారు. మృతుడి భార్య కోటేశ్వరమ్మ మతిస్థిమితం లేకపోవడం వలన కాలువలో పడినట్లు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులు పేర్కొంది .స్థానిక ఎస్సై ఏ శ్రీనివాసరెడ్డి కేసు నమోదు చేసి మతదేహాన్ని తెనాలి ప్రభుత్వ వైద్యశాలలో పోస్టుమార్టం చేయించి కుటుంబ సభ్యులకు అప్పగించారు.

మిర్చి నిల్వలు

బ్యాగులు

మిర్చి దిగుమతి	: 23,112
మిర్చి ఎగుమతి	: 25,014
మిర్చి నిల్వ	: 8,659

మిర్చి ధరలు

రూపాయలలో

334	10,000 - 23,000
నెం.5	17,000 -19,000
341	10,500 - 21,700
	నాన్ ఏసి
తేజ	10,500 - 24,000
బడిగె	10,500 - 25,000
దేవనూరు డీలక్స్	14,000 - 20,000
తాలుకాయలు	5,000 -14,000
	ఏసి
334	9,500 - 22,500
నెం.5	15,000 -24,000
341	17,000 - 22,500
సూపర్ 10	17,000 - 17,000
తేజ	10,000 - 24,100
బడిగె	15,000 - 24,500
తాలుకాయలు	5,500 -13,000

ఫిజియోథెరఫిస్టుల అవసరం పెరిగింది

డాక్టర్ నిమ్మల శేషయ్య

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

పెరుగుతున్న ఎముకల వ్యాధుల వల్ల ప్రస్తుతం ఫిజియోథెరఫిస్టుల అవసరం మరింత పెరిగిందని ప్రముఖ వైద్యులు నిమ్మల శేషయ్య అన్నారు. శుక్రవారం వరల్డ్ ఫిజియో ధెర్పి డే సందర్భంగా ఏసీ కాలేజీ ఆవరణలో ఉన్న కుగ్లర్ ఫిజియో థెరఫీ కాలేజీ లో జరిగిన వేడుకల్లో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఆసుపత్రులలో ఫిజియో థెరఫిస్టుల పాత్ర ఎంతో కీలకంగా మారిందని డాక్టర్ శేషయ్య చెప్పారు. ప్రతి విభాగంలో ఫిజియో దేరాపిస్టుల అవసరం ఏర్పడిందన్నారు. ప్రమాదకర పరిస్థితుల్లో వచ్చిన వారికీ ఫిజియో దేరపి చేయడం వల్ల ప్రమాదం నుంచి బయట పడవచ్చని ఆయన చెప్పారు. రానున్న రోజుల్లో ఫిజియో దేరాపిస్టుల సంఖ్య మరింత పెరుగుతుందన్నారు. ఫిజియో ధెరపి విద్యార్థులకు వృత్తిపరమైన నైపుణ్యతను వివరించారు. ఈ సంద ర్భంగా డాక్టర్ శేషయ్యను కళాశాల నిర్వహాకులు సన్మానించారు.

జిజిహెచ్‌కు టెన్సుపరికరాన్ని అందిస్తున్న పూర్వ విద్యార్థులు

ఫిజియో థెరఫిస్టుల పాత్ర కీలకం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ప్రభుత్వ ఆసుపత్రులలో ఫిజియో థెరఫిస్టుల పాత్ర ఎంతో కీలకంగా మారిందని సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రి లో శుక్రవారం ప్రభుత్వ ఆస్పత్రిలో ప్రపంచ ఫిజియోదేరాపి దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ముందుగా కేకు ను డాక్టర్ కిరణ్ కుమార్ కట్ చేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు వార్డు కు టెన్స్ పరికరాన్ని అందచేశారు. డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ ప్రతి విభాగం లో ఫిజియో థెరపిస్టుల అవసరం ఏర్పడిందన్నారు. ముఖ్యం గా ఐ సి యు లో కూడా వారి పాత్ర అవసరం ఉందన్నారు. రానున్న రోజుల్లో ఫిజియో దేరాపిస్టుల సంఖ్య పెరగాలని ఆయన చెప్పారు. అదేవిధంగా ఈ విభాగాన్ని విస్తరణ చేసి అభివద్ధి చేస్తా మని చెప్పారు. ఈ కార్యక్రమం లో డిప్యూ టీ సూపరింటెండెంట్ డాక్టర్ డి ఎస్ ఎస్ శ్రీనివాస ప్రసాద్, ఎముకలు కీళ్ళు విభాగం హెచ్ ఒ డి డాక్టర్ ఎస్ ఎస్ ఎస్ వి రమణ, డాక్టర్ సుశీల, డాక్టర్ చకిత, డాక్టర్ నిర్మల పాల్గొన్నారు.

మహారాజశ్రీ గౌరవనీయులైన ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి,కదిరి

O.S.NO:707/2019

Between:
ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు, Kadiri Main Branch వారు rep by its Senior Manager. Kadiri,
...Plaintiff

మరియు

D1: బారిపోగు బెనహార్ S/o రాయుడు, చీఫ్ ఎడిటర్, D.No:27-33-376 చుట్టగుంట గుంటూరు పట్టణము మరియు జిల్లా. **...Defendants**

పై దావాలోని D1 ప్రతివాదికి దావా సమన్లు

పై దావాలోని వాది (ఆంధ్ర ప్రగతి గ్రామీణ బ్యాంకు Kadiri Main Branch వారు) ప్రతివాది D1 అయినా మీ పైన బ్యాంకుకు రావలసిన లోను మొత్తం రాబట్టుకొనుటకు పై కోర్టులో దావా వేసి యున్నారు. పై దావాను ఘనమైన కోర్టు వారు 21/09/2023 వ తేదిన మీ హాజరు నిమిత్తం వాయిదా వేసినారు. కావున మీరు 21/09/2023 వ తేదిన ఉదయం 10:30 గంటలకు స్వయముగా కానీ లేదా వకీలు ద్వారా గానీ హాజరై ఆక్షేపనులు ఉన్న యెడల తెలుపుకొనవలెను. లేనిచో ఘనమైన కోర్టువారు పై దావాను మీ పరోక్షముగా తీర్మాణించెదరు.

(కోర్టు వారి ఉత్తర్వు మేరకు)

వాయిదా: 21/09/2023
జి.గురులింగస్వామి,బి.ఏ.,బి.ఎల్
వాదితరుపు వకీలు, కదిరి

మహారాజశ్రీ నరసరావుపేట అదనపు సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
ఓ.యస్.నెం. 204/2018

బిట్వీన్ :
బచ్చు వెంకట కృష్ణమోహన్ ... ప్లెయింటిఫ్
మరియు
కంచర్ల జోష్న మరికొందరు ఇతరులు ... డిఫెండెంట్లు

4వ ప్రతివాది : కంచర్ల సువర్చల, భర్త వెంకటరావు, పాత ఆంధ్రాబ్యాంకు వీధి, భట్టిప్రోలు మండలం.

పై నెంబరు దావాను తనకు రావలసిన బాకీ నిమిత్తంం ప్రతివాదులు మీదు దాఖలు అందులో కంచర్ల సువర్చల, భర్త వెంకటరావు అను ఆమెను 4వ ప్రతివాదిగా చేర్చమని పిటీషన్ దాఖలు చేయగా శ్రీ కోర్టువారు పలుమార్లు నోటీసులు పంపినను మీరు నోటీసులు తీసుకొని కూడా కాలయాపన చేయుచున్నారని అందుకుగాను ఈ ప్రకటన మీకు తెలియజేయునది ఏమనగా 15-9-2023వ తేదీన ఉదయం 10-30 గం.లకు శ్రీ కోర్టువారి ఎదుట స్వయంగా గానీ, లేదా లాయరుగారి ద్వారా గానీ హాజరై మీ యొక్క అభ్యంతరములు ఏమైనా వున్నయెడల తెలుపవలెను. లేనిచో పరోక్షముగా తీర్మానం చేయబడునని ఇందుమూలంగా తెలియజేయడమైనది.

వాయిదాతేది: 15-9-2023
శ్రీ కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం ఆర్డరు వేయబడినది.

కందేపు కృష్ణమూర్తి,
న్యాయవాది, శ్రీకాంప్లెక్స్,
నరసరావుపేట.

పబ్లిక్ నోటీసు

ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ లిమిటెడ్

(ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ సంక్షేమ సంస్థ యొక్క అనుబంధ సంస్థ) రి.నెం. ABC-CS/006/2015,
H.O. ABCCS, Endowments Commissionersate Campus, Gollapudi, Vijayawada, Krishna (D), A.P - 521 225, Ph : 0866-6650307
B.O : ABCCS, C/o yadavalli Vari Satram, Beside Modern Theatre, Kothapeta, Guntur, Guntur (D), A.P-522201 Ph : 0863-2958557, 92810 29467

ఈ ప్రకటనలోని వారి తాలూకా ఈ దిగువ ఉదహరించిన స్థిరాస్తి పై సొసైటీ నందు తనఖా పెట్టి, సొసైటీ నుంచి అప్పు పొందుటకు దరఖాస్తు చేసియున్నారు. సదరు తనఖాపై సొసైటీవారు మంజూరు చేయబోవు అప్పు విషయమై ఎవరికైననూ ఎట్టి అభ్యంతరములు వున్న యెడల ఈ ప్రకటన వెలువడిన తేదీ నుండి 7 రోజుల లోపుగా లిఖిత పూర్వకంగా వారి అభ్యంతరములను రిజిష్టరు పోస్టు విత్ ఎక్నాలెడ్జ్‌మెంట్ ద్వారా బ్యాంకుకు తెలియపర్చవలసినదిగా కోరుతున్నాము.

వ.నెం.	పేరు	స్థిరాస్తి వివరములు
	MS Bhimaraju Vasundara W/o : Bhimaraju Srinivas Rao GL No:- 83918 Mobile No. :-9866471313 Mr Bhimaraju Srinivas Rao S/o : Bhimaraju Venkata Krishna Sarma GL No. : 84198 Mobile No. :- 9885437217	The property an extent of 1/8th share i.e., undivided and unspecified site of 31 1/4 Sq. Yards in total 254 Sq. Yards of site in Demarcation No : 137/1, constructed an group house under the name and style of "BODAPATI TOWERS", 1st Floor, Flat No: 101, with plinth Area of 740 Sft including common area, two wheeler parking, Door No. 21-34-13/2C, Revenue Ward No : 16, Assessment No : 1028031111, Situated at Chinaravuru Village, Tenali, Guntur District. **Value : Rs.22.00 Lakhs.**

Guntur
Dt. 08/09/2023
Sd/- DVS PAVAN KUMAR
Branch Manager

వేలం ప్రకటన
మహారాజశ్రీ తెనాలి ఫస్ట్ అడిషనల్ జూనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టులో
E.P. 130/2019 in O.S. 304/2017

Between
Chunduru Mohan Rao
S/o Raghavaiah, Duggirala ... DHR
And
1) Tulam Vanisri, 2) Tulam Pavan KUmar
3) Tulam Sravya, Duggirala Village..JDrs

పై నెంబరు ఇ.పి.లో ఈ దిగువ షెడ్యూలు దాఖలా జెడిఆర్స్ యొక్క స్థిరాస్తిని పై కోర్టువారిచే ది. 26-9-2023వ తేదీ ఉదయం 10-30 గం.ల లగాయతు వేలం వేయబడును. కావలసిన వారు వేలంపాటలో పాల్గొని పాడుకొనవచ్చును.

షెడ్యూలు

Guntur Dist, Duggirala Sub-Dist, Duggirala Gram Panchayat Area, in D.No. 345/B9, 11th Block, an extent of Ac. 0-10 Cents out of it, an extent of 110-84 Sq.yards or equivalent to 92-67 Sq.meters of House site and building therein bearing Door No. 11/56 and it is bouynded by on :
East : Panchayat Road - 26-3
South : Tulam Srinivasa Rao's Property 1st Item site - 38-9
West : Joint Wall between this peoprty and Venigalla Sri krishna Prasad - 25-9
North : Panchayat Road - 38-0
With in these boundaries an extent of 110-84 Sq.yards or equivalent to 92-67 Sq.meters of house site and building therein bearing Door No. 11/56
DHR Value Rs.6,00,000/-
Amina Value Rs. 8,00,000/-
Sale Date : 26-9-2023
Further Hearing : 4-10-2023
Note : EC దాఖలా అన్యాక్రాంతములు లేవు
(శ్రీ కోర్టువారి ఉత్తర్వులతో)

Darisi Siva Koteswara Rao
Advocate for DHR
Tenali.
Cell :9440631520.

బహిరంగ ప్రకటన

నా క్లైంట్స్ కనుమూరి ఝాన్సీ లక్ష్మి మరియు కనుమూరి శ్వేత దిగువ షెడ్యూల్ ఆస్తిని కొనుగోలు నిమిత్తం శ్రీమతి మంగళగిరి లక్ష్మిదేవి వారి వద్ద నుండి 03-11-2021వ తేదీన ఖరారు అగ్రిమెంట్ పొందియున్నారు. దీని తాలూకు రూ.2,00,000 (రెండు లక్షల రూపాయలు) ను అడ్వాన్సుగా ఇచ్చి ఒక విక్రయ అగ్రిమెంటును నా క్లైంట్స్ పేరుమీద పొందియున్నారు. నా క్లైంట్స్ ఈ స్థలంపై టిడిఎస్ మరియు స్టాంప్‌డ్యూటీ కూడా కట్టియున్నారు. సదరు స్థలంపై నా క్లైంట్స్ కు సుమారు రూ.15,00,000ల వరకు ఖర్చు అయినది. సదరు శ్రీమతి మంగళగిరి లక్ష్మిదేవి ఈ స్థలాన్ని వారి బంధువుల పేరుమీద బదిలీ చేసి, అగ్రిమెంట్‌కు భిన్నంగా రిజిష్టర్ చేయకుండా, కాలయాపన చేయుచూ వేరేవారికి బదిలీ చేయుచున్నట్లుగా తెలిసినది. ఈ షెడ్యూల్ ప్రాపర్టీకి సంబంధించి ఎవరైనా క్రయ విక్రయాలు జరిపినను, నా క్లైంట్స్ తీసుకునే చట్టబద్ధమైన చర్యలకు బాధ్యులు అవుతారని తెలియజేయుచున్నాము. ఈ స్థలాన్ని కొనుగోలు చేయవద్దని, కొనుగోలు చేస్తే వారి మీద చట్టరీత్యా సివిల్ మరియు క్రిమినల్ చర్యలు తీసుకుంటామని తెలియచేయుచున్నాము.

షెడ్యూల్

గుంటూరు డి. అమరావతి రి.డి. మందడం సబ్.డి. ఇలాకా, తుళ్ళూరు మండలం, మందడం గ్రామ పంచాయతీ పరిధిలోని, మందడం గ్రామం తాలూకు సర్వే నెం. 236రులో టౌన్‌షిప్-II, సెక్టారు-107, కాలనీ-504, బ్లాక్-4146, ప్లాట్ నెం.-2, ఉపవర్గం - D53 రు (11-107-504-4146-2-D53) గల చ.గ. 3000లు గల ఖాళీ నివేశ స్థలమునకు హద్దులు
తూర్పు : 17.0 మీటర్ల రోడ్డు హద్దు
దక్షిణం : 11-107-504-4146-3-D52 ప్లాటు హద్దు. పడమర : 25.0 మీటర్ల రోడ్డు హద్దు
ఉత్తరం : రెసిడెన్షియల్ వేకెంట్ ల్యాండ్ హద్దు.
ఈ హద్దుల మధ్య చ.గ. 3,000లు లేక చ.మీ. 2,508.39 ర్లు ఖాళీ నివాస స్థలము.

ఇట్లు
నర్రా శ్రీనివాసరావు,
న్యాయవాది,
హైకోర్ట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్,
ప్లాట్ నెం.307-బి, ఋషి వాలీ హోమ్స్, టొబాకో బోర్డు ఎదురు, శ్రీనివాసరావుతోట, గుంటూరు.
గుంటూరుజిల్లా. ఫోన్: 94404 41488

విద్యుత్ బిల్లుల భారం.. చెల్లించలేక సతమతం

- ఆగస్టు నుంచి మరింత షాక్
- బెంబేలెత్తుతున్న సామాన్య, మధ్య తరగతి ప్రజలు
- చిన్న తరహా పరిశ్రమల యజమానుల గగ్గోలు

KIN/ENERGY CHRGS	309.00
FIXED CHARGES	20.00
CUSTOMER CHARGES	45.00
ELECTRICITY DUTY	6.06
INTEREST ON ED	0.05
SURCHARGE	25.00
GRID CHARGES	0.00
SHORT FALL	0.00
OTHER CHARGES	0.00
ADJUSTMENTS	0.00
TRUE-UP (14/36)	0.00
FPPCA Charges (08/2021)	23.33
FPPCA Charges (07/2023)	40.00
Loss/Gain (+ / -)	0.44
GOVT SUBSIDY	0.00
BILL AMT	468.00
ARREARS	429.00
TOTAL DUE	897.0

ప్రజాశక్తి-చిలకలూరిపేట

విద్యుత్ బిల్లులు గడచిన ఆగస్ట్ నుంచి మరింత షాక్ కొడుతున్నాయి. సామాన్య,మధ్య తరగతి వారితో పాటుగా చిన్న తరహా పరిశ్రమల యజమాను లు సైతం బెంబేలెత్తి పోతున్నారు. ఒక స్థాయిలో చిన్న తరహా పరిశ్రమల వారు వ్యాపారాలు లేక,పెరిగిన విద్యుత్ బిల్లులు చెల్లించే లేక మూతవేసేందుకు సిద్ధమౌతున్నారు. ఎఫ్‌పిపిసిఎ ఛార్జీలను ఒక యూనిట్ కి 43 పైసలు పెంచటమే కాకుండా విద్యుత్ చార్జీలు, ట్రూఆఫ్ చార్జీలు, రెండు ఎఫ్ఎపిసి లు ఇలా మొత్తం కలిపి గృహాలకు ఒక యూనిట్‌కు సుమారు రూ.6.50 పైసలు వసూలు చేస్తున్నారు. పరిశ్రమలకు సంబంధించి శ్లాబ్ మారే కొద్దీ రేట్లు పెరిగి పోతున్నాయి. ఈ పెంచిన ఛార్జీలను కేవలం పైసల్లో పెంచుతున్నట్లు మాత్రమే చూపుతున్నారు. గతంలో ఇదే యూనిట్ రేటు [illegible] రూ.3 ఉండేది. పట్టణ, మండల, నియోజకవర్గ స్థాయిలో ప్రజలు, పరిశ్రమల వారు లక్ష ల్లో అదనపు ఛార్జీలు చెల్లిస్తున్నా మంట ున్నారు. అందులో సామాన్యుడికి నాలుగు వందలుగా వచ్చే విద్యుత్ బిల్లులు నేడు రూ.700 నుంచి రూ.1200 వరకు కరెంట్ బిల్లులు వస్తున్నాయి. కరెంట్ కోతలు ఉంటేనే ఆ బిల్లులొస్తూన్నాయి. అదనపు చార్జీలకు అనేక రకాల పేర్లు పెట్టి వసూలు చేస్తున్నారు. అంతే కాకుండా ప్రస్తుత ముఖ్యమంత్రి ఎ న్నికలకు ముందు తానధి కారంలోకి వస్తే విద్యుత్ చార్జీ లు పెంచబోనని నమ్మబలికి, అధికా రంలోకి వచ్చిన తర్వాత నరేంద్ర మో డీ విధానాలను తూచా తప్పకుండా పాటిస్తూ, ప్రజల పై ఫిక్సడ్ చార్జీలని, కస్టమర్ ఛార్జీలని,సర్ ఛార్జీలని, ఎఫ్‌పిపిసిఎ (ఇంధన సర్దుబాటు ఛార్జీలు) అని అర్ధంకాని పేర్లతో అనేక భారాలు మోపుతున్నారు.

పెంచిన అదనపు విద్యుత్ ఛార్జీలు తగ్గించండి

సిపిఎం పట్టణ కార్యదర్శి పేరుబోయిన వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఇప్పటి వరకు రాష్ట్రంలో రైతులు,కౌలు రైతులు మాత్రమే ఆత్మహత్యలు చేసుకున్నారని,రానున్న రోజులలో విద్యుత్ బిల్లులు చెల్లించలేక సామాన్యులు సైతం ఆత్మహత్యలు చేసుకునే పరిస్థితి దాపురిస్తుందన్నారు. ఇప్పటికి అయిన వెంటనే పెంచిన అదనపు విద్యుత్ ఛార్జీలను తగ్గించాలని,ఎస్. సి.ఎస్టీలకు ఉచ్చి త విద్యుత్ ఇవ్వాలని, పరిశ్రమలు పూర్తి స్థాయిలో సబ్సిడీ ఇవ్వాలని అన్నారు.

గర్భిణులకు, బాలింతలకు వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-బెల్లంకొండ

మండల కేంద్రంలోని సబ్ సెంటర్‌లో ఆయుష్ వైద్యాధికారి డాక్టర్ ఆర్. శ్రీనివాస్ ఆధ్వర్యంలో ప్రధాన మంత్రి సురక్షిత మాతృత్వ యోజన భాగంగా గర్భిణులకు , బాలింతలకు వైద్య పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వారికి అన్ని పరీక్షలను ఉచితంగా చేస్తారని, ఆయా సేవలను వినియోగించుకోవాలని, గర్భి ణులకు రోగ నిర్ధారణ అయితే చేసే సేవలు, స్క్రీనింగ్, కౌన్సెలింగ్ అందిస్తామని చెప్పారు. పరీక్షించిన గర్భిణులకు సంబంధించిన సరైన పత్రాలు,రికార్డులను మెయిం టెన్ చేయడం, పరీక్షించిన గర్భవతులలో ఎనిమియా, ప్రెగ్నెన్సీ ద్వారా వచ్చే హైపర్ టెన్షన్, గర్భధారణ మధు మేహం వంటి సమస్యలు ఉంటే వాటిని నయమయ్యేలా చేయడం, హై రిస్క్ గర్భాలను గుర్తించడం, పరీక్షించిన ప్రతి గర్భిణికి సరైన బర్త్ ప్లానింగ్ కల్పించడం జరుగు తుందని వివరించారు. ఆరోగ్య తనిఖీల కోసం గర్భిణులను ప్రోత్సహించడం, ఆరోగ్య సమస్యలను ప్రారంభ దశల్లోనే గుర్తించడం, పోషకాహార లోపంతో బాధపడుతున్నారని పరీక్షల్లో తేలిన గర్భిణులపై ఎక్కువ శ్రద్ధ చూపిస్తారని అన్నారు. ఆహారంలో ఎక్కువగా ఆకుకూరలు, సీజన్‌లో లభించే పండ్లు, తృణధాన్యాలు, అంగన్వాడి సెం టర్‌లో ఇచ్చే సంపూర్ణ పోషకాహారాన్ని గర్భి ణులు, బాలిం తలు తీసుకోవాలని సూచించారు. రక్తహీనత వాటి నివా రణకు ఆయుష్ మందులు పంపిణీ చేశారు. కార్య క్రమంలో సునీత ఎంఎల్‌హెచ్ పి.మధులత, ఎఎన్ఎం కోటేశ్వరి పాల్గొన్నారు.



ఉపాధ్యాయుడు యాసిన్ ను సత్కరిస్తున్న గ్రామ పెద్దలు,వివిధ రంగాలలో పని చేస్తున్న ఉద్యోగులు,విద్యార్థులు

ఘనంగా అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవం

ప్రజాశక్తి-చిలకలూరిపేట

శ్రీ మద్ది కామయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పసుమర్రు లో శుక్రవారం అంతర్జాతీయ అక్షరాస్యత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ విషయాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై.హనుమంతరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా గత మార్చి నెలలో జరిగిన పదో తరగతి పరీక్షా ఫలితాలలో ఆంగ్లంలో 91 మార్కులు దాటిన విద్యార్థులు ఒక్కొక్కరికి రూ.1000 చొప్పున నలుగురికి ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత, ఆంగ్ల ఉపాధ్యాయులు యాసిన్ ఈ నగదు బహుమతిని వారికి అందజేశారు. అనంతరం యాసిన్ ను గ్రామ పెద్దలు,వివిధ రంగాలలో పని చేస్తున్న ఉద్యోగులు,విద్యార్థులు సత్కరించారు. కార్యక్రమంలో పాఠశాల తల్లిదండ్రుల కమిటీ ఛైర్మన్ ఎర్రం వెంకటసుబ్బయ్య , వైస్ చైర్ పర్సన్ తన్నీరు నాగవర్ధిని 15వ వార్డు కౌన్సిలర్ జాలాది సుబ్బారావు 16 వ వార్డు కౌన్సిలర్ షేక్ మస్తాన్ వలి పాఠశాల పూర్వ విద్యార్థి సంఘ నాయకులు గద్దె హరిబాబు,శేషగిరిరావు,ఎం.ఈ.ఓ. కే.లక్ష్మి, పంచాయతీ రాజ్ అసిస్టెంట్ ఇంజనీర్ కిలారి వెంకటేశ్వర్లు, బొప్పిడి హైస్కూల్ హెడ్మాస్టర్ బొప్పూడి వెంకటేశ్వర్లు, రిటైర్డ్ హెడ్మాస్టర్ బి రామకోటేశ్వరావు, ఎస్ టి యు ఎ పి రాష్ట్ర నాయకులు కే కోటేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

అభ్యుదయ ప్రజా కళలను ఆదరించండి

ప్రజాశక్తి-సత్తెనపల్లి

ప్రజానాట్యమండలి వ్యవస్థాపకులు గరికపాటి రాజారావు 60 వర్ధంతి వేడుకలు సత్తెనపల్లి పట్టణంలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా స్థానిక కుటుంబంలో జరిగిన వేడుకలలో ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి పెద్దిరాజు మాట్లాడుతూ ప్రజా సమస్యలను అజెండాగా తీసుకొని ఆయన రచించి, దర్శకత్వం వహించిన అనేక నాటకాలు ప్రజాదరణ పొందాయని అన్నారు. ఒకనాడు నాలుగు గోడల మధ్య ఉండే కలలను గరికపాటి రాజారావు దర్శకత్వం వహించిన నాటకాల ద్వారా ప్రజలలోకి బహిర్గతం చేశారని అన్నారు . ప్రజలను చైతన్యవంతం చేసే అనేక నాటకాలకు ఆయన దర్శకత్వం వహించారని అన్నారు. ఆయన దర్శకత్వం వహించిన మా భూమి నాటకం ఎంతో ప్రజాదరణ పొందిందని అన్నారు. అటువంటి అభ్యుదయ ప్రజా కళలను ప్రజలు ఆదరించాలని ఆయన కోరారు.

గరికపాటి రాజారావుకు నివాళులర్పిస్తున్న ప్రజానాట్యమండలి నాయకులు

ముందుగా గరికపాటి రాజారావు చిత్రపటానికి పూలమాలలో వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా నాయకులు పొట్టి సూర్య ప్రకాశరావు ,ప్రజా సంఘాల నాయకులు అనుముల వీరబ్రహ్మం, దామర్ల వెంకటేశ్వర్లు, పెండ్యాల మహేష్, అనంత వెంకట్ నారాయణ, సెగ్గెం వెంకటేశ్వర్లు, పులిపాటి రామారావు పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ ఫిజియోథెరపీ దినోత్సవం

ప్రజాశక్తి-సత్తెనపల్లి

ప్రపంచ ఫిజికల్ థెరపీ దినోత్సవం సందర్భంగా సత్తెనపల్లి లోని గవర్నమెంట్ హాస్పిటల్లో హాస్పటల్ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం ఫిజియోథెరపీ వేడుకలు ఘనంగా నిర్వహించారు. తదుపరి కేక్ కట్ చేసి ఫిజియోథెరపిస్ట్‌లు జీవన్ జ్యోతి, కరుణాకర్ ని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా హాస్పటల్ సూపర్డెంట్ లక్ష్మణరావు మాట్లాడుతూ ప్రజల శరీరాన్ని ఆరోగ్యంగా, ఫిట్‌గా ఉంచడంలో ఫిజికల్ థెరపిస్ట్‌లు ముఖ్యమైన పాత్ర పోషిస్తారు. మందుల ద్వారా కాకుండా ఫిజియోథెరపీ ద్వారా జబ్బులను నయం చేయడం ద్వారా శరీరానికి ఎలాంటి నష్టం జరుగదన్న ఉద్దేశ్యంతో ఫిజియో థెరపీని ప్రోత్సహించడం కోసం 1951, సెప్టెంబరు 8న ప్రపంచ ఫిజియోథెరపీ కౌన్సిల్ ఏర్పాటు చేయబడింది. శుక్రవారం గవర్న మెంట్ హాస్పటల్లో ఫిజియోథెరపీ విభాగానికి సదుపాయాలకు హాస్పటల్ అభివృద్ధి కమిటీ డైరెక్టర్ కొత్త రామకృష్ణ ఎంతో కృషి చేశారని కొనియాడారు. హాస్పటల్ అభివృద్ధి

కమిటీ డైరెక్టర్ కొత్త రామకష్ణ మాట్లాడుతూ ఫిజియోథెరపీ ద్వారా ఇక్కడ చికిత్స పొందిన వారు ఎంతోమంది తమ బాధల నుంచి విముక్తి పొందారన్నారు. ముఖ్యంగా పేద వరకి పెరాల్సిస్ వచ్చిన పేషెంట్లకి గవర్నమెంట్ హాస్పిటల్ ఒక వరం లాగా ఉందని కొనియాడారు. కార్యక్రమంలో హాస్పటల్ సూపర్డెంట్ లక్ష్మణ్ రావు, ఆర్ ఎం ఓ శోభారాణి, గైనకాలజిస్ట్ సుజాత, డైరెక్టర్ కొత్త రామకష్ణ, ఏవో భవాని, ఎముకల్ డాక్టర్ ప్రవీణ్, జనరల్ సర్జన్ డాక్టర్ సుష్మ, అడ్మి నిస్ట్రేటర్ సురేష్, నర్సింగ్ సూపరింటెండెంట్ రాధ పాల్గొన్నారు.

ఎస్పీని కలిసిన బదిలీపై వచ్చిన పోలీసులు

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

ఇటీవల సాధారణ బదిలీలలో భాగంగా పల్నాడు జిల్లా మాచవరం మండలం ఎస్.ఐ గా బాధ్యతలు చేపట్టిన సమీర్ బాషా, పిడుగురాళ్ల పట్టణ ఎస్.ఐ గా బాధ్యతలు చేపట్టిన కోటయ్య లు శుక్రవారం నరసరావుపేట లోని ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ వై.రవి శంకర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. సమర్ధవంతంగా, బాధ్యతగా విధులు నిర్వహించాలని, ప్రజలకు సత్వర న్యాయం అందే విధంగా చర్యలు తీసుకుంటూ పోలీసు ప్రతిష్ఠ ఇనుమడింప చేసే విధంగా కషి చేయాలని ఎస్పీ సూచించారని ఎస్.ఐ లు తెలిపారు. గతంలో ఎస్.ఐ కోటయ్య మాచవరం ఎస్ఐగా పనిచేస్తూ పిడుగురాళ్ల పట్టణ ఎస్.ఐ బదిలీ కాగా ఎస్ఐ సమీర్ భాషా రెంటచింతల ఎస్సైగా పనిచేస్తూ మాచవరం మండలం బదిలీ అయ్యారు.

బ్రిడ్జి నిర్మాణానికి రూ.15 లక్షలు విడుదల

ప్రజాశక్తి -రెంటచింతల

రెంటచింతల మండలంలోని మల్లవరం గ్రామ సమీపంలో ఆంజనేయస్వామి ఆలయం వద్ద శిథిలావస్థకు చేరిన బ్రిడ్జి నిర్మాణానికి రూ.15 లక్షల విడుదలైనట్లు పంచాయతీరాజ్ డిఈ పాశం శ్రీనివాస్ రెడ్డి తెలిపారు శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల తోమాట్లాడుతూ ఉపాధి హామీ పథకం ద్వారా ఈ నిధులు అన్నారు గత సంవత్సరంలో వాగు పొంగడంతో వరి పంటలను నీటిలో మునగడం, ద్విచక్ర వాహనాలు కొట్టుకుపోవడంతో రైతులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు ఎమ్మెల్యే చొరవతో 18 మీటర్ల పొడవు పది మీటర్ల వెడల్పుతో రెండు కానాలతో బ్రిడ్జి నిర్మాణం జరగనున్నట్లు ఆయన తెలిపారు. ఉపాధి హామీ పథకం ద్వారా ఈ నిధులు మంజూరైనట్లు చెప్పారు.

ప్రతిభ చాటిన విద్యార్థులతో కళాశాల ఛైర్మన్ ఎం. రామ శేషగిరిరావు

రాష్ట్ర స్థాయి షూటింగ్ పోటీలకు కృష్ణవేణి మహిళా ఇంజనీరింగ్, ఎంఎఎం ఫార్మసీ కళాశాల విద్యార్థులు

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

రాష్ట్ర స్థాయి షూటింగ్ పోటీలకు కృష్ణవేణి మహిళా ఇంజనీరింగ్ కళాశాలచ ఎంఎఎం ఫార్మసీ కళాశాల విద్యార్థులు ఎంపికయ్యారని ఆయా కళాశాల ప్రిన్సిపల్ లు డాక్టర్ ఎస్.రామారావు, డాక్టర్ ఎం. ప్రసాదరావులు శుక్రవారం సంయుక్త ప్రకటనలో తెలిపారు. నరసరావుపేట మండలంలోని కేశానుపల్లి పరిధిలోని కృష్ణవేణి మహిళా ఇంజనీరింగ్ కళాశాలలో కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న షేక్ కరిష్మా, తృతీయ సంవత్సరం చదువుతున్న కె.శ్రీలత, ఎంఎఎం ఫార్మసీ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న డాక్టర్ ఆఫ్ ఫార్మసీ విద్యార్థులు షేక్ అఫ్రీన్ , వి భార్గవి లు బాపట్ల జిల్లా మార్టూరు లో ఈ నెల 6న జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ చాటి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారని ఎంఎఎం కళాశాలల ఛైర్మన్ మేదరమెట్ల రామ శేషగిరిరావు అన్నారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన క్రీడాకారులు శుక్రవారం నుండి ఆదివారం వరకు 3 రోజుల పాటు నెల్లూరు జిల్లా కావలిలో ఆడుతున్నట్లు పేర్కొన్నారు. రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులని కళాశాల ఛైర్మన్ ఎం ఆర్ శేషగిరిరావు, కష్ణవేణి ఇంజనీరింగ్ కళాశాల డైరెక్టర్ డి.శ్రావ్య అభినందించారు.

రైతులకు హక్కు పత్రాలను అందిస్తున్న జెసి రాజకుమారి

రోజుకు 100 సర్వే రాళ్లు వేయాలి : జెసి

ప్రజాశక్తి - గుంటూరు

వట్టిచెరుకూరు మండలం యామర్రు గ్రామ పరిధి పల్లపాడులో జిల్లా జాయింట్ కలెక్టర్ జి.రాజకుమారి శుక్రవారం పర్యటించారు. గ్రామంలో జగనన్న శాశ్వత భూహక్కు-భూరక్ష రీసర్వే పూర్తయిన నేపథ్యంలో రైతులకు భూహక్కు పత్రాలను జారీని పరిశీలించి అందజేశారు. పత్రాల పంపిణీని త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. గ్రామ సరిహద్దులకు (ఎ - బి క్లాసు రాళ్ళు) ప్రభుత్వ భూముల సరిహద్దులకు, పట్టా భూముల సరిహద్దులలో వేయాల్సిన ఒక్కొక్క సర్వే రాయికి రూ.150 చొప్పున మండలాలకు నగదు జమ చేసినట్లు చెప్పారు. ప్రతిరోజూ ఒక్కొక్క గ్రామంలో 100 సర్వే రాళ్లకు తగ్గకుండా వేయాలని చెప్పారు.

విద్యార్థినిని అభినందిస్తున్న సెక్రెటరీ, ప్రిన్సిపాల్ తదితరులు

ఆర్‌విఆర్ విద్యార్థినికి రూ.16.30 లక్షల ప్యాకేజీతో ఉద్యోగం

ప్రజాశక్తి-గుంటూరు : విద్యా సంవత్సరం ప్రారంభంలోనే అధిక ప్యాకేజితో ఉద్యోగాలు కల్పించేదుకు అంతర్జాతీయ కంపెనీలు తమ కళాశాల విద్యార్థుల ఎంపికకు ముందుకు రావటం శుభసూచికమని ఆర్‌విఆర్ అండ్ జెసి ఇంజినీరింగ్ కాలేజి అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్ పేర్కొన్నారు. ప్రముఖ అంతర్జాతీయ సాఫ్ట్‌వేర్ కంపెనీ డార్విన్ బాక్స్ డిజిటల్ సొల్యూషన్స్ ప్రైవేటు లిమిటెడ్ కంపెనీ నిర్వహించిన ప్రాంగణ ఎంపికల్లో కళాశాలలో బి.టెక్ చివరి సంవత్సరం సిఎస్ఇ విద్యార్థిని ఆఫ్రిన్ మొహమ్మద్‌కు రూ.16.30 లక్షల ప్యాకేజితో ఉద్యోగ అవకాశం లభించిందని కళాశాల సెక్రెటరీ అండ్ కరస్పాండెంట్ రాయపాటి గోపాలకృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆఫ్రిన్‌కు నియామకపత్రం అందచేసి అభినందించారు. ఆఫ్రిన్‌ను కళాశాల ట్రెజరర్ డాక్టర్ కె.కృష్ణప్రసాద్, ప్రిన్సిపాల్ డాక్టర్ కొల్లా శ్రీనివాస్, డైరెక్టర్లు డాక్టర్ కె.రవీంద్ర, డాక్టర్ ఎన్.వి.శ్రీనివాసరావు, కంప్యూటర్ సైన్స్ విభాగాధిపతి డాక్టర్ ఎం.శ్రీలత, ప్లేస్‌మెంట్ ఆఫీసర్లు సిహెచ్.శ్రీనివాసరావు, వి.జగదీష్ అభినందించారు.

బాధ్యతలు చేపట్టిన రూరల్ సిఐ రాంబాబు

ప్రజాశక్తి-పొన్నూరు రూరల్ : పొన్నూరు రూరల్ నూతన సిఐగా మీసాల రాంబాబు శుక్రవారం బాధ్యతలు చేపట్టారు. ఈయన గతంలో పల్నాడు జిల్లా నరసరావుపేట ట్రాఫిక్ సిఐగా పనిచేస్తూ సాధారణ బదిలీల్లో భాగంగా పొన్నూరులో నియమితులయ్యారు. ఇప్పటి వరకూ ఇక్కడ పని చేసిన ప్రభాకర్‌రావును సత్తెనపల్లికి బదిలీ అయ్యారు.

11న మండల స్థాయి బాల్‌బ్యాడ్మింటన్ పోటీలు

ప్రజాశక్తి - దుగ్గిరాల : పాఠశాల విద్యార్థులకు మండల స్థాయి బాల్‌బ్యాడ్మింటన్ పోటీలను స్థానిక నిమ్మగడ్డ ఫౌండేషన్ బాలుర హైస్కూల్లో 11వ తేదీ సోమవారం నిర్వహిస్తామని హెచ్‌ఎం బాలసుందరం శుక్రవారం తెలిపారు. 14 , 17 ఏళ్ల విభాగాల్లో ఈ పోటీలు ఉంటాయని, మండల స్థాయిలో ఎంపికైన వారిని నియోజకవర్గ స్థాయి పోటీలకు పంపుతామని చెప్పారు. పాల్గొనే వారు ఉదయం 9 గంటలకు హాజరవ్వాలని, ప్రభుత్వ, ప్రైవేటు విద్యాసంస్థల విద్యార్థినీ విద్యార్థులు పాల్గొనవచ్చని తెలిపారు.

రోడ్ల విస్తరణ తప్పనిసరి : మేయర్

ప్రజాశక్తి-గుంటూరు

గుంటూరు నగరంలో రోజురోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ అవసరాలకు అనుగుణంగా ప్రధాన రహదారుల విస్తరణ చేపట్టాల్సిన ఆవశ్యకత ఉందని మేయర్ కావటి శివనాగ మనోహర్ నాయుడు అన్నారు. శుక్రవారం పెదపలకలూరు రోడ్డు విస్తరణలో స్థలాలు కోల్పోయిన పలకరూరు రోడ్డులోని రత్నగిరి నగర్‌లో ఏర్పాటు చేసిన టి.డి.ఆర్ బాండ్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని బాండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ గుంటూరు నగరంలో రోజు రోజుకు పెరుగుతున్న ట్రాఫిక్ సమస్యలను పరిష్కరించటానికి ప్రధాన రహదారులను విస్తరించాల్సి ఉందన్నారు. ఇప్పటికే రామనామక్షేత్రం రోడ్డు, కొత్తపేట శివాలయం రోడ్డు, ఏ.టి అగ్రహారం రోడ్డు తదితర రోడ్ల విస్తరణ పూర్తయినట్లు చెప్పారు. పెదపలకలూరు రోడ్డు విస్తరణకు స్థానిక ప్రజలు సహకరించారన్నారు. విస్తరణలో ప్రభావితం అవుతున్న నిర్మాణాలకు నష్టపరిహారం అందజేసినట్లు చెప్పారు. స్థలం కోల్పోతున్న వారికీ నిబంధనల ప్రకారం టిడిఆర్ బాండ్లు పంపిణీ చేస్తున్నామన్నారు. పెదపలకలూరు రోడ్డుకు సైడు కాల్వలు నిర్మించటం పూర్తి అయ్యిందని, సెంటర్ డివైడర్ పనులు నిర్వహణకు కూడా టెండర్ ప్రక్రియ పూర్తి అయినట్లు తెలిపారు. ఆర్అండ్‌బి అధికారులు త్వరితగతిన రోడ్డు పనులు పూర్తి చేసేలా వారితో చర్చిస్తామన్నారు. కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ ఏరువ సాంబిరెడ్డి, సిటి ప్లానర్ ప్రదీప్ కుమార్, ఏ.సి.పి అజయ్ కుమార్ పాల్గొన్నారు.



టిడిఆర్ బాండ్లు అందచేస్తున్న మేయర్ మనోహర్ నాయుడు

10 నుంచి 24 వరకు విద్యార్థులకు పోటీలు

ప్రజాశక్తి - గుంటూరు జిల్లాప్రతినిధి

రోటరీ క్లబ్ ఆఫ్ గుంటూరు ఆధ్వర్యంలో జిల్లాలోని పాఠశాల విద్యార్థులకు ఈనెల 10 నుంచి 24 వరకు క్రీడా సాంస్కృతిక, విద్యా పరమైన పోటీలు నిర్వహిస్తామని రోటరీ క్లబ్ ప్రెసిడెంట్ కె.వి భాస్కర్ తెలిపారు. గుంటూరులోని రోటరీ క్లబ్ కార్యాలయంలో శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడారు. 6 నుంచి 10 తరగతి విద్యార్థుల్లోని ప్రతిభను వెలికితీసేందుకు రోటోఫెస్ట్-2023 అనే కార్యక్రమాన్ని నిర్వహించనున్నామని అన్నారు. ఈ పోటీల్లో ప్రతి సంవత్సరం సుమారు మూడు నుండి నాలుగు వేల మంది విద్యార్థులు పాల్గొంటున్నారని చెప్పారు. ఆదివారం నుండి ఎన్టీఆర్ స్టేడియంలో ఉదయం ఎనిమిది గంటలకు ప్రారంభ వేడుకలతో ఈ పోటీలు ప్రారంభం అవుతాయన్నారు. ఎన్‌టిఆర్ స్టేడియం, కెఎల్‌పి స్కూల్, బాలాజీ కళ్యాణ మండపం, బి.ఆర్ స్టేడియం, కెనడీ స్కూల్, ఎన్టీఆర్ మున్సిపల్ స్విమ్మింగ్ పూల్, టెన్నిస్ కోర్టు మొదలైన వేదికల్లో అనేక రకాల పోటీలు జరుగుతాయన్నారు. 24వ తేదీ జెకెసి కళాశాల ఆడిటోరియంలో ముగింపు వేడుకలు, బహుమతి ప్రదానోత్సవం ఉంటుందన్నారు. క్లబ్ సెక్రటరీ చెరుకూరి శ్రీనివాసరావు మాట్లాడుతూ పాఠశాల యాజమాన్యాలు సహకరించి, తమ విద్యార్థులను ఈ రోటో ఫెస్ట్ పోటీలలో విరివిగా పాల్గొనేలాగా ప్రోత్సహించాలని కోరారు. సమావేశంలో రోటరీ క్లబ్ ఆఫ్ గుంటూరు న్యూ జనరేషన్ డైరెక్టర్లు కె.పి.కె విశ్వేశ్వరరావు, బి.ఆంజనేయులు, క్లబ్ మెంబర్స్ జి.సుబ్బారావు, జగదీష్, శివప్రసాద్, పి.సతీష్, క్లబ్బు మీడియా డైరెక్టర్ ఎ.సుబ్బారావు పాల్గొన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న భాస్కర్, శ్రీనివాసరావు తదితరులు

ప్రస్తుతానికి నీటి సమస్య ఉండబోదు

ప్రజాశక్తి - పొన్నూరు రూరల్

ప్రస్తుతానికి పొన్నూరు మండలంలోని ఆయకట్టు అంతటికి సాగునీరు అందించడానికి సమస్య ఉండబోదని అధికారులు, సభ్యులు చెప్పారు. నీటి పరిమాణం తగ్గితే వారాబందీ పద్ధతిలో సరఫరా చేస్తామని చెప్పారు. మండల వ్యవసాయ సలహా మండలి సమావేశం స్థానిక వ్యవసాయ శాఖ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. సమావేశానికి సలహా మండలి చైర్మన్ ఎల్.పిచ్చిరెడ్డి అధ్యక్షత వహించి మాట్లాడారు. ధాన్యం అమ్మకం సందర్భంలో ఈ-క్రాప్ చాలా ఉపయోగపడుతుందని, రైతులంతా విధిగా నమోదు చేయించుకోవాలని సూచించారు. మండల వ్యవసాయాధికారి డి.వెంకట్రామయ్య మాట్లాడుతూ రైతులంతా ఈ-క్రాప్ నమోదు చేయించుకోవాలని, వారికే ప్రభుత్వ పథకాలు, సాయం, పరిహారం అందుతాయని చెప్పారు. అన్ని రైతు భరోసా కేంద్రాల్లోనూ ఎరువులు సమృద్ధిగా ఉన్నాయని, కావాల్సిన వారు సంప్రదించాలని అన్నారు. జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు బొద్దులూరి రంగారావు మాట్లాడుతూ నీరు, ఎరువులు కొరతలేకుండా చూడాలని అధికారులను కోరారు. సమావేశంలో నీటిపారుదల శాఖ ఎఇలు షేక్ మస్తాన్‌వలి, షేక్ మహమ్మద్ రఫీ పాల్గొన్నారు.

సమావేశంలో చైర్మన్, సభ్యులు, అధికారులు

దుర్గ గుడి ప్రత్యేక ఆహ్వాన సభ్యుడిగా జెపి రెడ్డి నియామకం

ప్రజాశక్తి - తాడేపల్లి

విజయవాడ ఇంద్రకీలాద్రిపైనున్న శ్రీ దుర్గామల్లేశ్వర స్వామి దేవస్థానం ప్రత్యేక ఆహ్వాన సభ్యుడిగా నలుగురిని నియమిస్తూ దేవాదాయ దర్మాదాయ శాఖ కమిషనర్ ఉత్తర్వులు జారీ చేశారు. వీరిలో తాడేపల్లికి చెందిన జెక్కిరెడ్డి ప్రభాకర్ రెడ్డి (జేపి) ఉన్నారు. నియామక పత్రాన్ని ఆలయ ఈఓ భ్రమరాంబ నుండి శుక్రవారం అందుకున్నారు. ఆయన నియామకంపై సిఎం జగన్ మోహన్‌రెడ్డికి, టిటిడి మాజీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి కొట్టు సత్యంనారాయణకు కృతజ్ఞతలు తెలిపారు.

ఆత్మహత్య చేసుకుంటానని టిడిపి నాయకుని హల్‌చల్

ప్రజాశక్తి - తుళ్లూరు

మనస్థాపానికి గురై టిడిపి నేత ఒకరు ఆత్మహత్య చేసుకుంటానని శుక్రవారం తుళ్లూరులో హల్‌చల్ చేశారు. గ్రామానికి చెందిన టిడిపి మండల నాయకుడు ఒకరు పురుగు మందు డబ్బా పట్టుకొని.. తాగి చచ్చి పోతానని చెప్పి అంతలోనే కనిపించకుండా పోవడం కలకలం రేపింది. ఆయనకోసం టిడిపి నాయకులు కొందరు వెతకడం మొదలుపెట్టగా చివరకు పురుగు మందు డబ్బా, కూల్‌డ్రింక్ సీసాతో తాడేపల్లి సమీపంలో కనిపించడంతో సర్ది చెప్పి ఇంటికి తీసుకువచ్చారు. తుళ్లూరు గ్రామ టిడిపిలో చీడ పురుగులున్నాయని, వాటి పీడ వదిలించుకుంటేనే పార్టీ గెలుస్తుందని ఆత్మహత్య చేసుకుంటానని చెప్పిన నాయకుడు మాట్లాడిన వీడియో వైరల్ అయ్యింది.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

ప్రజాశక్తి-తెనాలి

విద్యుత్ లైన్ల మరమ్మతుల కారణంగా శనివారం పట్టణ, రూరల్ ప్రాంతాల్లో ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకూ విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ డిఈఈ బి.అశోక్‌కుమార్ శుక్రవారం తెలిపారు. వినియోగదారులు గమనించి సహకరించాలని కోరారు.

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

కుంచనపల్లి సబ్‌స్టేషన్ మెయింటినెన్స్ నిమిత్తం శనివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు మండలంలోని కుంచనపల్లి, కొలనుకొండ, గుండిమెడ గ్రామాల్లో విద్యుత్ అంతరాయం కలుగుతుందని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ అక్కల సత్యనారాయణ శుక్రవారం తెలిపారు. ప్రజలు సహకరించాలని కోరారు.

కల్వర్టులో షిల్టు తొలగింపును పరిశీలిస్తున్న వైస్ చైర్మన్

చిన్న వర్షానికీ నీరు నిలుస్తోంది అందుకే..

ప్రజాశక్తి-తెనాలి

ఇళ్లు, షాపుల నుంచి వెలువడే వ్యర్థాలను కాల్వల్లో వేయకుండా, క్లాప్ ఆటోలకు అందించాలని మున్సిపల్ వైస్ చైర్మన్ మాలేపాటి హరిప్రసాద్ కోరారు. పట్టణంలోని బోస్-రోడ్డులో చిట్టి ఆంజనేయు స్వామి గుడి వద్ద నున్న కల్వర్టులో వ్యర్థాలను పారిశుధ్య కార్మికులు శుక్రవారం తొలగించారు. కొబ్బరి బొండాలు, ప్లాస్టిక్ బాటిల్స్, వివిధ రకాల సీసాలు, టైర్లు, అట్టపెట్టెలు, ప్లాస్టిక్ కవర్లు పెద్ద సంఖ్యలో నీటి పారుదలకు అడ్డుగా నిలవడాన్ని అధికారులు గుర్తించారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ మాట్లాడుతూ బోస్‌రోడ్డులో కొద్దిపాటి వర్షానికి కూడా నీరు నిలబడుతోందన్నారు. దీనికి కారణం వ్యర్థాలను కాల్వల్లో పడవేయటమేనని, ప్రజలు, వ్యాపారులు గమనించి వ్యర్థాలను క్లాప్ ఆటోలకు అందించాలన్నారు. కార్యక్రమంలో శానిటరి ఇన్‌స్పెక్టర్ ఎ.రామచంద్రరావు, శానిటరి సెక్రటరీలు శ్రావణ్, సురేష్ పాల్గొన్నారు.

లాభాల్లో ఎక్కువ మొత్తం రైతుల బోనస్‌కే

ప్రజాశక్తి-పొన్నూరు రూరల్

మండలంలోని నండూరు ఎంపిఎంఎసిఎస్‌లో 66 మంది పాడిరైతులకు రూ.93950 బోనస్‌ను శుక్రవారం పంపిణీ చేశారు. ముఖ్యఅతిథిగా సంగం డెయిరీ పాలకవర్గ సభ్యులు బొర్రు రామారావు హాజరై మాట్లాడుతూ సంగం డెయిరీలో వచ్చిన లాభాలలో ఎక్కువ మొత్తం రైతులకు బోనస్ రూపంలో చెల్లిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో అప్పికట్ల చిల్లింగ్ సెంటర్ మేనేజర్ కె.నరేష్‌బాబు, సూపర్‌వైజర్ భార్గవ్, సంఘ అధ్యక్షులు, వేతన కార్యదర్శి పాల్గొన్నారు.

18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్కరికీ ఓటు హక్కు

జాయింట్ కలెక్టర్ శ్యాం ప్రసాద్

ప్రజాశక్తి - వినుకొండ

ఓటు హక్కు కల్పించాలని 18 ఏళ్లు నిండిన ప్రతి ఒక్క పౌరుడు అడిగి దరఖాస్తు చేసుకోవాలని పల్నాడు జిల్లా జాయింట్ కలెక్టర్ శ్యాంప్రసాద్ తెలిపారు. శుక్రవారం వినకొండకు వచ్చిన ఆయన గంగినేని గవర్నమెంట్ డిగ్రీ కాలేజీలో పర్యటించి డిగ్రీ విద్యార్థులతో ముఖాముఖి నిర్వహించారు. స్వీప్ కార్యక్రమంలో భాగంగా ఓటు హక్కు, ఓటు హక్కు వినియోగంపై అవగాహన కల్పించి విద్యార్థులకు అర్థమయ్యేలా వివరించారు. ఈ సందర్భంగా ఓటు హక్కు లేని 14 మంది డిగ్రీ విద్యార్థులకు ఓటు హక్కు కల్పించేలా సంబంధిత ఫారాలను పూర్తి చేసి ఓటు హక్కు కల్పించవలసిందిగా సంబంధిత ఈఆర్ఓ ను ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 ఏళ్ల వారు ఓటు హక్కుకు అర్హులని, ఆన్లైన్లో తప్పనిసరిగా దరఖాస్తులు చేసుకుంటే 20 రోజుల్లో మీ అడ్రస్ కు ఓటు గుర్తింపు కార్డు వస్తుందని తెలిపారు. దరఖాస్తు చేసుకునేవారు వయస్సు, అడ్రస్ ప్రూఫులు తో దరఖాస్తు చేసుకోవాలని వివరించారు. ఓటు ఉన్న ప్రతి పౌరుడు తప్పనిసరిగా ఓటు హక్కు వినియోగించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వినుకొండ తాసిల్దార్ కిరణ్ కుమార్, కళాశాల ప్రిన్సిపల్, డిగ్రీ విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు. అనంతరం వినుకొండ మండల రెవెన్యూ అధికారి కార్యాలయం సందర్శించి అక్కడ భూములు రి-సర్వే కార్యక్రమాన్ని పరిశీలించారు. ఇందులో భాగంగా అందుగులపాడు గ్రామానికి సంబంధించి క్లెరికల్ మోడ్, ఉమ్మడివరం గ్రామానికీ సంబంధించి విలేజ్ సెక్రటరీ లాగిన్లను నిశితంగా పరిశీలించి కార్యాలయ సిబ్బందికి పలు సూచనలు సలహాలు అందజేశారు. వినుకొండ నియోజకవర్గ ఎలెక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసర్ కే. శ్రీరాములుమండల రెవెన్యూ అధికారి కిరణ్ పాల్గొన్నారు.

వినుకొండలోని గంగినేని గవర్నమెంట్ డిగ్రీ కాలేజీలోలో విద్యార్థులతో జాయింట్ కలెక్టర్ ముఖాముఖి

దేవాలయం పునర్ నిర్మాణానికి శంకుస్థాపన

వినుకొండ కొండపై వేంచేసి ఉన్న శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయం పునర్ నిర్మాణ శంకుస్థాపన పూజా కార్యక్రమాలకు జాయింట్ కలెక్టర్ శ్యాం ప్రసాద్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఎంతో చారిత్రాత్మక చరిత్ర కలిగినటువంటి శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయ పున ర్ నిర్మాణ మహెూత్సవం చేపటడం ఎంతో సంతోషకరమని నిర్మాణంలో ప్రభుత్వం నుండి సహాయ సహకారాలు ఉంటాయని తెలిపారు. శంకుస్థాపన పూజా కార్యక్రమంలో ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు, మాజీ ఎమ్మెల్యే మక్కిన మల్లికార్జున రావు తో పాటు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

భూ హక్కు పత్రాలను అందజేత

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూముల రీ- సర్వే కార్యక్రమంలో భాగంగా పల్నాడు జిల్లా శావల్యాపురం మండలం కనుమర్లపూడి గ్రామానికి సంబంధించి 40 మంది రైతులకు శాశ్వత భూహక్కు పత్రాలను శుక్రవారం ఉదయం గ్రామ సచివాలయం వద్ద జాయింట్ కలెక్టర్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన రైతులతో ముఖాముఖి నిర్వహించారు. కార్యక్రమంలో రెవెన్యూ అధికారి సైదులు, డిప్యూటీ తహశీల్దార్ నాగరాజు, విలేజ్ రెవెన్యూ అధికారి మంగయ్య పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

ప్రజాశక్తి-ఈపూరు

మండలంలోని ఈపూరు,ఎ ముప్పాళ్ళ, ఊడిజర్ల, కొచ్చర్ల విద్యుత్ సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలలో ఉదయం ఎనిమిది గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు మండల విద్యుత్ శాఖ అధికారి గాంధీ బాబు తెలిపారు. విద్యుత్ ట్రాన్స్ ఫార్మర్ లు, విద్యుత్ లైన్లు మరమ్మత్తుల కారణంగా విద్యుత్ నిలిపివేస్తున్నామని విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

కార్యకర్తల జోలికొస్తే సహించేది లేదు

మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్

ప్రజాశక్తి-పెదకూరపాడు

తెలుగుదేశం పార్టీ కార్యకర్తలే లక్ష్యంగా వైసిపి దాడులకు పాల్పడుతోందని, ప్రతి ఒక్కరికి వడ్డీతో సహా చెల్లించే రోజులు దగ్గరలోనే ఉన్నాయని మాజీ ఎమ్మెల్యే కొమ్మాలపాటి శ్రీధర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. బాధిత గోపిని ఫోన్లో పరామర్శించారు. వైసిపి నేతల దాడి ఘటనపై ఆరా తీశారు. వైసిపి ఎమ్మెల్యే, కొందరు పోలీసు అధికారుల సహకారంతో ఈ తరహా ఘటనలు జరుగుతున్నాయని ఆరోపించారు. దాడి చేసిన నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యకర్తల జోలికొస్తే సహించేది లేదని హెచ్చరించారు.



రాజ్యాంగ హక్కుల పరిరక్షణ సదస్సును జయప్రదం చేయండి

ప్రజాశక్తి - వినుకొండ

విజయవాడలో 9వ తేదీన జరగనున్న ఎస్సీ ఎస్టీ రాజ్యాంగ హక్కుల పరి రక్షణ సదస్సు కి వేలాదిమంది దళిత గిరిజనులు కార్మికులు, కర్షకులు , ఉద్యోగస్తులు తరలి రావాలని మాలమహానాడు పల్నాడు జిల్లా ఉపాధ్యక్షులు కొండ్రు విజయ్ పిలుపు నిచ్చారు. నియోజకవర్గం మాల మహానాడు అధ్యక్షులు కీర్తిపాటి వెంకటేశ్వర్లు అధ్యక్షతన శుక్రవారం నియోజకవర్గం మాల మహానాడు కార్యా లయంలో సమావేశం జరిగింది. ఈ సందర్భంగా విజయ్ మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం వచ్చిన తర్వాత 27 పథకాలు తీసేసిన ఘనత వీరికే దక్కిందని, మాయమాటలు చెప్పి గద్దెనెక్కిన జగన్ రాష్ట్ర ప్రజలను మోసం చేశారని విమర్శించారు. రానున్న ఎన్నికలలో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలు అందరూ ఏకమై వైసీపీకి బుద్ధి చెప్పాలని ఆయన అన్నారు. ఈ సదస్సు కి ముఖ్య అతి థులుగా రిటైర్డ్ ఐఆర్ఎస్ ఉప్పులేటి దేవి ప్రసాద్ , మాల మహానాడు జాతీయ అధ్యక్షులు గోళ్ళ అరుణ్ కుమార్, మాల మహాసభ అధ్యక్షులు మల్లెల వెంకటరావు తదితర నాయ కులు పాల్గొనేదరు కావున వేలదిగా తరలి రావాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ గౌరవాధ్యక్షులు దార్ల ఎర్రయ్య, ప్రధాన కార్యదర్శి కొమ్మ తోటి కపయా, వర్కింగ్ అధ్యక్షులు గుడిపూడి ఏసురత్నం, వినుకొండ మండలం కార్యదర్శి పిడతల రాజ తదితరులు పాల్గొన్నారు.

బొమ్మరాజుపల్లి వీఆర్వో సరెండర్

ప్రజాశక్తి-ఈపూరు

మండలంలోని బొమ్మరాజుపల్లి గ్రామానికి చెందిన వీఆర్వో కె నాగరాజును కలెక్టర్ కార్యాలయానికి సరెండర్ చేసినట్లు తహశీల్దార్ అచ్యుత వెంకట సుధాకర్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాగరాజు విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండడంతో కలెక్టర్ కార్యాలయానికి సరెండర్ చేశామన్నారు.

వరికి ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలి

ఈ-క్రాప్ ను పరిశీలిస్తున్న కృష్ణదేవరాయ

ప్రజాశక్తి-నకరికల్లు

స్థానిక వ్యవసాయ శాఖ కార్యాలయంలో వ్యవసాయ సలహా మండలి సమావేశం శుక్రవారం నిర్వహించారు. పిడుగురాళ్ల వ్యవసాయ సహాయ సంచాలకులు కృష్ణ దేవరాయ మాట్లాడుతూ వరికి ప్రత్న మాయ పంటలుగా కంది ,మినుము ,పెసర, శ నగ, సాగు చేయాలని రైతులకు సూచించారు. కందిలో ఎల్ఆర్జి-105, ఎల్ఆర్జి-52, పిఆర్జి-176 రకాలను , మినుము పంటలో టిబిజి-104, ఎల్బిజి-884, ఎల్బిజి-904, పియు-31 రకాలను సెప్టెంబర్ 15 నుంచి అక్టోబర్ 15 వరకు సాగు చేయవచ్చని తెలిపారు. అలాగే శనగ పంటలో జెజి-11, ఎన్బిజి-452 ,49,119, కాక్ టు రకాలను అక్టోబర్ 15 నుండి నవంబర్ 15 వరకు సాగు చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారి దేవదాసు పాల్గొన్నారు.

నరసింగపాడు రైతు భరోసా కేంద్రాన్ని పిడుగురాళ్ల వ్యవసాయ సహాయ సంచాలకులు బత్తుల కృష్ణదేవ రాయలు, వ్యవసాయ శాఖ అధికారి దేవదాసు శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కృష్ణదేవరాయ మాటా డుతూ ప్రతి రైతు భరోసా కేంద్రంలో ఎరువులు అందు బాటులో ఉన్నాయని చెప్పారు. అనంతరం త్రిపురపురం లో పంట నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. మండలంలో వివిధ పంటలు సాగు చేస్తున్న రైతులందరూ ఈ నెల 15వ తేదీ లోపు ఈ-క్రాప్ నమోదు చేయించుకోవాలని సూచించారు. కార్యక్రమంలో సహాయకులు అహ్మద్ నమాజ్ షరీఫ్ రైతులు తదితరులు పాల్గొన్నారు.

ఉద్యాన పంటలను ఈ-క్రాప్ చేసుకోవాలి

ప్రజాశక్తి-రెంటచింతల

సాగు చేసిన ఉద్యాన పంటలను రైతులు ఈక్రాఫ్ చేసుకోవాలని గురజాల ఉద్యానవన శాఖ అధికారి మోహన్ కోరారు శుక్రవారం మండలంలోని పలు నర్సరీలను పరిశీలించారు ఈ క్రాఫ్ చేసుకోవడం ద్వారా పంట నష్టపోయిన సందర్భంలో మిర్చి, సీతాఫలం, మామిడి, రైతులకు నష్టపరిహారం అందుతుందన్నారు ఈ ప్రాంతంలో కోల్డ్ స్టోరేజ్ ఉన్నవారు సోలార్ ప్యానల్ ఏర్పాటు చేసుకుంటే 35 శాతం ప్రభుత్వం రాయితీ ఇస్తుందని అన్నారు.

రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు వాగ్దేవి విద్యార్థులు

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

గత నెల 31న గుంటూరు నగరం బి.ఆర్ స్టేడియంలో గుంటూరు జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీలలో వాగ్దేవి ఇంటర్ మరియు డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రతిభ చాటి రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికయ్యారని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ రాయల శ్రీనివాసరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. అండర్ 16 విభాగం నుండి గుత్తికొండ మోహన్ జావెలిన్ అండ్ డిస్కస్ త్రో, నంబుల నాగ శిరీష జావెలిన్ త్రో, 18 ఏళ్ల లోపు విభాగంలో జుజ్జురి యశ్వంత్ 800 మరియు 1500 మీటర్ల పరుగు పందెంలో, పసుపులేటి భాను ప్రకాష్ జావెలిన్ అండ్ డిస్కస్ త్రో,అడపాల నాగేంద్రబాబు 400 మీటర్ల పరుగు పందెంలో అదేవిధంగా 20 ఏళ్లలోపు విభాగంలో షేక్ షాజహాన్ బి డిస్కస్ త్రో అండ్ జావెలిన్ త్రో, డి వీరాంజనేయులు డిస్కస్ త్రో, ఆర్ వేణు 3000 మీటర్ల పరుగు పందెంలో మరియు 10 కిలోమీటర్ల పరుగు పందెంలో, డి.శ్యాంపాల్ నాయక్ 1600 మీటర్ల పరుగు పందెంలో,ఆర్ వాణి కోటేశ్వరమ్మ జావెలిన్ త్రో, బి.సుహిత లాంగ్ జంప్ లో అత్యంత ప్రతిభ చాటి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారన్నారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన తమ కళాశాల విద్యార్థులు ఈనెల 20 నుండి 23వ తేదీ వరకు ఏలూరు జిల్లాలో జరిగే రాష్ట్రస్థాయి అథ్లెటిక్ పోటీలలో గుంటూరు జిల్లా జట్టు తరపు నుండి ప్రాతినిధ్యం వహిస్తారని శ్రీనివాసరావు తెలిపారు. ఈ సందర్భంగా కళాశాలలో అభినందన సభ ఏర్పాటు చేసి విద్యార్థులను అభినందించారు. రాష్ట్రస్థాయి పోటీలలో కూడా ఇదే స్ఫూర్తితో ఆటలు ఆడి పల్నాడు ప్రాంతానికి కళాశాలకు గుర్తింపు తల్లిదండ్రులకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని ఆకాంక్షిస్తున్నట్లు పేర్కొన్నారు.

15న 'జగనన్న ఆరోగ్య సురక్ష' ప్రారంభం

ప్రజాశక్తి-కారంపూడి

ఈ నెల 15వ తేదీన ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జగనన్న ఆరోగ్య సురక్ష పథకం ప్రారంభించనున్నట్లు మండల వైద్యాధికారి డాక్టర్ బత్తుల. దుర్గారావు తెలిపారు. గ్రామస్థాయిలో ప్రతి ఒక్కరికి మెరుగైన వైద్య సహాయం అందించాలనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. ఈనెల 30వ తారీఖు నుండి గ్రామస్థాయిలో క్యాంపులు నిర్వహించి ఈ పథకం క్రింద ఆరోగ్య సేవలు అందించనున్నట్లు ఆయన తెలిపారు. గ్రామస్థాయిలో నిర్వహించే క్యాంపులలో మండల పీహెచ్సీ నుండి ఇద్దరు డాక్టర్లు, ఇద్దరు స్పెషలిస్ట్ డాక్టర్లు పాల్గొననున్నట్లు ఆయన తెలిపారు. గ్రామ వాలంటీర్లు ఇంటింటికి తిరిగి ప్రతి ఒక్కరి ఆరోగ్య స్థితి గురించి తెలుసుకొని బీపీ, షుగర్, ఏ ఇతర అనారోగ్యం ఉన్నా అలాంటి వారి పేరు నమోదు చేసుకొని ఆ గ్రామంలోని ఏఎన్ఎం, సిహెచ్ఓ లకు సమాచారం అందిస్తారని, ఆ సమాచారం ద్వారా జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపులలో వైద్య పరీక్షలు నిర్వహించి వైద్య సహాయం అందిస్తారని, వారికి ఏదైనా మెరుగైన వైద్య సహాయం కావాలంటే పెద్ద ఆసుపత్రులకు పంపిస్తారని తెలిపారు.

తురకపాలెంలో టిడిపి ప్రచారం

ప్రజాశక్తి - పల్నాడు జిల్లా

రానున్న ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి రావడం తథ్యమని టిడిపి నరసరావుపేట నియోజకవర్గ ఇన్ఛార్జి డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. నరసరావుపేట మండలంలోని పెద్ద తురక పాలెం గ్రామంలో 'బాబు ష్యూరిటి- భవిష్యత్తుకు గ్యారెంటీ' కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పర్యటించారు. గ్రామంలో ఇంటింటికి తిరిగి టిడిపి ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను ప్రజలకు వివరించారు. అనంతరం ప్రజా వేదిక కార్యక్రమంలో డాక్టర్ చదలవాడ మాట్లాడుతూ వైసీపీ ఎమ్మెల్యేలు అవినీతి కి పాల్పడి అక్రమంగా వేల కోట్లు సంపాదించారని ఆరోపించారు. నరసరావుపేటలో అధికార పార్టీ నేతలు కోట్ల విలువైన ప్రభుత్వ భూములను కబ్జా చేస్తున్నారని ప్రభుత్వ అధికారులు చోద్యం చూస్తున్నాంని ఆరోపించారు. నరసరావుపేటలో ఎమ్మెల్యే కు కమిషన్లు ఇవ్వనిదే ఫైలు ముందుకు కదలడంలేదని సొంత పార్టీ నేతలే ఎమ్మెల్యే పై అసహనంగా ఉన్నారని ఎద్దేవా చేశారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు కట్టుదిట్టమైన చర్యలు

- క్షతగాత్రులను కాపాడిన వారికి పారితోషికాలు
- సమీక్షలో జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి తదితరులు

ప్రజాశక్తి - గుంటూరు

రహదారి ప్రమాదాల నివారణకు అవసరమైన పటిష్ట భద్రతా చర్యలను రవాణా, పోలీసు, రహదారి శాఖల అధికారులు సమన్వయంతో తీసుకోవాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి ఆదేశించారు. శుక్రవారం కలక్టరేట్‌లోని వీసీ సమావేశ మందిరంలో జిల్లా రహదారి భద్రత కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో గత ఆరు నెలలతో పోల్చితే ప్రస్తుతం రహదారి ప్రమాదాల శాతం తగ్గినట్లుగా గణాంకాలు తెలుపుతున్నాయన్నారు. అయితే ఎంతో విలువైన ప్రాణాలు రోడ్డు ప్రమాదాల్లో నష్టపోకుండా మరింత కట్టుదిట్టమైన భద్రత చర్యలు తీసుకోవాల్సి ఉందని చెప్పారు. నిబంధనలకు విరుద్ధంగా నిర్లక్ష్యంగా వాహనాలు నడిపే వారిని గుర్తించి చట్టపరమైన కేసులు నమోదు చేయాలని చెప్పారు. ఇప్పటికే గుర్తించిన బ్లాక్ స్పాట్ల వద్ద వేగనిరోధకాలతో పాటు ప్రమాద సూచికలు ఏర్పాట్లు చేయాలన్నారు. జాతీయ రహదారుల వెంట ఏర్పాటు చేసిన సర్వీస్ రోడ్లపైనే ద్విచక్ర వాహనాలు, ఆటోలు ప్రయాణించేలా నిరంతరం పర్యవేక్షించాలన్నారు. జాతీయ రహదారులపై ఎటువంటి పరిస్థితుల్లో కూడా ద్విచక్ర వాహనాలు, ఆటోలు ప్రయాణించకుండా నిరోధించడానికి యాక్షన్ ప్లాన్ తయారు చేయాలని ఆదేశించారు. జాతీయ రహదారితో పాటు ఇతర రహదారులపై సమీప ప్రాంతాల ప్రజలు వ్యర్థాలు వేయకుండా సంబంధిత ప్రాంతాల మున్సిపల్, పంచాయతీ అధికారులు నిత్యం పర్యవేక్షించాలని, రోడ్డు ప్రక్కల వేసిన చెత్తను తొలగించాలేగాని వాటికి నిప్పు అంటించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చెప్పారు. రహదారులపై నీరు నిల్వ వుండకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. గోల్డెన్ అవర్‌లో రహదారి ప్రమాదాల్లో గాయపడిన వ్యక్తులను ఆసుపత్రులలో చేర్పించడంలో సహాయం అందించే వారికి గుడ్ సమర్టిన్ చట్టం ద్వారా నగదు పారితోషికం అందించి ప్రభుత్వం అభినందిస్తుందని, దీనిపై ప్రజలకు పూర్తి స్థాయిలో అవగాహన కలిగేలా ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. అనంతరం రోడ్డు ప్రమాదాల నివారణపై ప్రజలకు అవగాహన కల్పించే నిమిత్తం ప్రచురించిన ప్రచార పోస్టర్లను, బుక్‌లెట్లను ఆవిష్కరించారు. సమావేశంలో జిల్లా ఉప రవాణా కమిషనర్ షేక్ కరీం, ఆర్ అండ్ బి ఎస్ఇ ఆర్ శ్రీనివాసమూర్తి, ఎన్‌హెచ్ ఎఐ పీడీ పి.పార్వతీశం, డిఎంఅండ్‌హెచ్ఒ డాక్టర్ శ్రావణబాబు, జిజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్, ఎంటిఎంసి కమిషనర్ శారదదేవి , ట్రాఫిక్ డీఎస్పీ బాలసుందరం, నగరపాలక సంస్థ ఎస్ఇ భాస్కరరావు పాల్గొన్నారు.

రేపు వికార్డియాక్ ఉచిత వైద్యశిబిరం

ప్రజాశక్తి-తెనాలి

పట్టణానికి చెందిన వికార్డియాక్ మల్టీస్పెషాలిటీ వైద్యశాల ఆధ్వర్యంలో ఆదివారం రూరల్ పరిధిలోని అంగలకుదురు గోవాడ తులశమ్మ, పరంధామయ్య కమ్యూనిటీ హాల్లో ఉచిత మెగా వైద్యశిబిరం నిర్వహిస్తున్నట్లు హాస్పిటల్ అధినేత డాక్టర్ కె.శ్యామ్ ప్రసాద్ శుక్రవారం తెలిపారు. శిబిరంలో శస్త్ర చికిత్స నిపుణులు డాక్టర్ కె.సాంబశివరావు, గుండె వైద్య నిపుణులు డాక్టర్ శ్యామ్‌ప్రసాద్, గైనకాలసిస్ట్ డాక్టర్ విజయవాణి, చిన్న పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ కె.సురేష్, ఎముకలు, కీళ్ల వైద్య నిపుణులు డాక్టర్ షేక్ తాజుద్దీన్ వైద్యసేవలందిస్తారన్నారు. ఇసిజి, థైరాయిడ్, బిఎండి, షుగర్, హెచ్‌బి శాతం పరిశీలించి ఉచితంగా మందులు పంపిణీ చేస్తారని, శిబిరం ఉదయం 10 గంటలకు ప్రారంభం అవుతుందని, పట్టణ, పరిసర ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

ఐటిఐలో 11న మెగా అప్రెంటీస్ మేళా

ప్రజాశక్తి-తెనాలి

స్థానిక చినరావూరు ప్రభుత్వ ఐటిఐ కళాశాలలో ఈనెల 11న మెగా అప్రెంటీస్ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రన్సిపల్, కన్వీనర్ రావి చినవెంకటేశ్వర్లు శుక్రవారం తెలిపారు. ఐటిఐ అన్ని ట్రేడుల్లో ఉత్తీర్ణులైన వారు మేళాకు అర్హులని, మేళాలో మొత్తం 15 కంపెనీల ప్రతినిధులు పాల్గొంటున్నారని అన్నారు. ఆసక్తి కలిగిన అభ్యర్థులు తమ ఆధార్, సర్టిఫికేట్లతో ఉదయం 10 గంటలకు హాజరు కావాలని, వివరాలకు 9959828100 నెంబరులో సంప్రదించాలని సూచించారు.

టిఫిన్ బండి అందజేత

ప్రజాశక్తి-తాడేపల్లి

తాడేపల్లి బైపాస్‌రోడ్డులోని లక్ష్మీదేవికి జీవనోపాధి నిమిత్తం వైసిపి ఎంటిఎంసి నగర అధ్యక్షులు దొంతిరెడ్డి వేమారెడ్డి శుక్రవారం టిఫిన్ బండి అందజేశారు. ఎం.అంజిరెడ్డి, యు.కల్యాణ్‌కుమార్, బాబూరావు, బి.రమేష్, ఎం.కృష్ణారెడ్డి, ఎస్.రంగస్వామి పాల్గొన్నారు.

విజయం కావాలంటే సవాళ్లను స్వీకరించాలి

విఐటిలో నూతన విద్యార్థులకు అవగాహన

అవగాహనా కార్యక్రమంలో మాట్లాడుతున్న మాతలఫి

ప్రజాశక్తి - తుళ్లూరు

రాజధాని అమరావతిలోని విఐటి విశ్వవిద్యాలయంలో 2023 విద్యా సంవత్సరంలో చేరిన విద్యార్థులకు శుక్రవారం అవగాహనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ముఖ్య అతిథిగా మూతలఫి (ఛైర్మన్, వెల్లూర్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అలుమ్ని అసోసియేషన్) హాజరై మాట్లాడారు. ఓరియంటేషన్ ద్వారా విద్యార్థుల శ్రేయస్సు, విజయానికి అవసరమైన కౌన్సెలింగ్ సెంటర్‌లు, ఎడ్యుకేషనల్ ప్రోగ్రామ్‌లు, కెరీర్ డెవలప్‌మెంట్ ఆఫీసులు వంటి వివిధ సహాయ సేవలను పరిచయం చేస్తుందని అన్నారు. పాఠ్యేతర కార్యకలాపాలు, క్లబ్‌లు, పరిశోధన అవకాశాలు, ఇంటర్న్‌షిప్‌లు, విదేశీ విద్య గురించి విద్యార్థులకు తెలియజేస్తుందని తెలిపారు. విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎస్‌వి కోటరెడ్డి మాట్లాడుతూ, విశ్వవిద్యాలయం విద్య, పరిశోధన రంగాల్లో సాధించిన విజయాలను గురించి వివరించారు. విద్యార్థులను జీవితంలో విజయం సాధించాలంటే సవాళ్లను స్వీకరించి, లక్ష్య సాధనకై కృషి చెయ్యాలన్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఫ్రెషర్స్ ఓరియంటేషన్ అనేది విశ్వవిద్యాలయం యొక్క అకడమిక్ క్యాలెండర్‌లో ఒక ముఖ్యమైన కార్యక్రమమన్నారు. నూతన విద్యార్థులను విశ్వవిద్యాలయంలోకి ఆహ్వానించటానికి, వారికి సహాయం చేయడానికి రూపొందించబడిందని చెప్పారు. నూతన విద్యార్థులకు విశ్వవిద్యాలయ సంస్కృతి, వివిధ కార్యక్రమాలను గురించి, వనరుల గురించి అవగాహనా పొందటానికి ఈ కార్యక్రమం ఒక వేదికన్నారు. కార్యక్రమంలో అకడమిక్ డీన్ డాక్టర్ ఎన్ మధుసూదనరావు, అకడమిక్స్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ డి.జాన్ ప్రదీప్, అధ్యాపకులు, విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ప్రత్యేక వైద్యశాస్త్రంగా ఫిజియోథెరపీ

మాట్లాడుతున్న డాక్టర్ నల్లబోతు శరత్‌చంద్రకుమార్

ప్రజాశక్తి - గుంటూరు

స్థానిక కొరటిపాడు మూన్ వాక్ ఫిజియోథెరపీ రిహాబ్రికేషన్ అండ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్‌లో శుక్రవారం ప్రపంచ ఫిజియోథెరపీ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న డాక్టర్ నల్లబోతు శరత్చంద్రకుమార్ మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ఫిజియోథెరపీ ఒక ప్రత్యేక వైద్యశాస్త్రంగా అభివృద్ధి చెందిందని చెప్పారు. వృద్ధాప్యంలో కీళ్ళు, కండరాలు, ఎముకల సమస్యలతో బాధపడే వారు నేడు అన్ని రకాల వైద్య సేవలు పొందగలుగుతున్నారని, ఫిజియోతెరపీలో ద్వారా సంపూర్ణ ఆరోగ్యవంతుడై తన పనులు తాను చేసుకునే స్థితి వచ్చిందని చెప్పారు. మూన్ వాక్ ఫిజియోథెరపీ రిహాబినిటేషన్ అండ్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ చీఫ్ ఫిజీషియన్ డాక్టర్ మహమ్మద్ ఇమ్రాన్ మాట్లాడుతూ పక్షవాతం, మూతివంకర, వర్టిగో, కాళ్లు చేతులు చచ్చుబడటం, వెన్నుపాములో వచ్చు నరాల సమస్యలు, తొంటి నొప్పులు, చిన్నపిల్లలు శారీరక ఎదుగుదల సరిగా లేకపోవడం సర్వైకల్, లాంబర్ స్పాండిలైటిస్ వంటి అనేక మస్యలకు తమ రిహాబిలిటేషన్ సెంటర్లో నిపుణులైన సిబ్బందితో, అతి తక్కువ ఫీజులతో ఆధునాతన వైద్య సేవలు అందిస్తున్నట్లు వివరించారు. కార్యక్రమంలో ఛాంబర్ ఆఫ్ కామర్స్ అధ్యక్షులు ఆతుకూరి ఆంజనేయులు, డాక్టర్ కీర్తి కిషోర్, డాక్టర్ యార్లగడ్డ రవితేజ, డాక్టర్ రామకృష్ణ పాల్గొన్నారు.

చెక్కులు అందిస్తున్న ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి

సీఎం సహాయనిధి చెక్కులు పంపిణీ

ప్రజాశక్తి - మంగళగిరి

నియోజకవర్గ పరిధిలో అనారోగ్య బాధిత కుటుంబాలకు సిఎం సహాయనిధి చెక్కులను శుక్రవారం స్థానిక వైసిపి కార్యాలయంలో ఎమ్మెల్యే ఆళ్ల రామకృష్ణారెడ్డి అందించారు. నాలుగు కుటుంబాలు కలిపి రూ.9 లక్షల చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో వైసిపి చేనేత విభాగం జిల్లా అధ్యక్షులు ఎం.మల్లేశ్వరరావు పాల్గొన్నారు.

ప్రచారంలో టిడిపి శ్రేణులు

25వ వార్డులో టిడిపి ప్రచారం

ప్రజాశక్తి-మంగళగిరి

టిడిపి పాలనలోనే రాష్ట్రం అభివృద్ధి చెందిందని, వైసిపి హయాంలో అభివృద్ధి లేకపోగా అరాచక పాలన సాగుతోందని టిడిపి నియోజకవర్గ సమన్వయకర్త నందం అబద్దయ్య అన్నారు. పట్టణంలోని 25వ వార్డులో శుక్రవారం 'బాబు ష్యూరిటీ- భవిష్యత్తుకు గ్యారెంటీ' కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. నాయకులు టి.జానకీదేవి, జి.దుర్గారావు, ఎం.వీరవెంకట సత్యనారాయణ, కె.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

దేవస్థానాన్ని సందర్శించిన సుప్రీంకోర్టు న్యాయమూర్తి

ప్రజాశక్తి-మంగళగిరి

స్థానిక శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానం ఎగువ, దిగువ సన్నిధులను సుప్రీంకోర్టు న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్ కుమార్ మిశ్రా శుక్రవారం సందర్శించారు. ఆయనకు ఆలయ ఈవో ఎ.రామకోటిరెడ్డి స్వాగతం పలికారు.

విజ్ఞాన్స్‌లో వైభవంగా వరలక్ష్మీ వ్రతం

ప్రజాశక్తి - గుంటూరు

వడ్లమూడిలోని విజ్ఞాన్స్ యూనివర్సిటీలో శ్రావణ శుక్రవారం సందర్భంగా వరలక్ష్మీ వ్రతం నిర్వహించారు. ముఖ్య అతిథిగా వైస్ చాన్స్‌లర్ ప్రొఫెసర్ పి.నాగభూషణ్ హాజరవగా రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

కళ ప్రజల కోసమని నిరూపించిన రాజారావు

వర్ధంతి సందర్భంగా పలుచోట్ల ఘన నివాళులు

ఫిరంగిపురం మండలం పొనుగోపాడులో

తాడేపల్లి మండలం కొలనుకొండలో..

ప్రజాశక్తి-తాడేపల్లి

కళ కళ కోసం కాదని... ప్రజల కోసమని వెలుగెత్తి చాటిన ప్రజా కళాకారులు డాక్టర్ గరికపాటి రాజారావు అని ప్రజా నాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి ఎస్.అనిల్‌కుమార్ అన్నారు. శుక్రవారం తాడేపల్లి ప్రజా నాట్యమండలి రాష్ట్ర కార్యాలయంలో ప్రజా కళాకారుడు డాక్టర్ గరికపాటి రాజారావు వర్ధంతి సభ నిర్వహించారు. ముందుగా ఆయన చిత్రపటానికి పిఎన్ఎం రాష్ట్ర ఉపాధ్యక్షులు గాదె సుబ్బారెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనిల్‌కుమార్ మాట్లాడుతూ గ్రామాలకు వెళ్లడానికి సరైన సౌకర్యాలు లేని రోజుల్లో మోకాళ్ల లోతు బురదలో కూడా పేదల పేటలకు వెళ్లి తమ కళారూపాల ద్వారా ప్రజలను చైతన్యవంతం చేశారని కొనియాడారు. తుదిశ్వాస విడిచే వరకూ మొక్కవోని దీక్షతో పని చేశారన్నారు. నాటికలు, వీధి నాటకాల ద్వారా లక్షలాది మంది ప్రజల్లో చైతన్య కలిగించారని తెలిపారు. ప్రజానాట్య మండలి రాష్ట్ర అధ్యక్షులు పి.మంగరాజు మాట్లాడుతూ కళారూపాల్లో ప్రతి సన్నివేశంలోనూ పాలకుల మోసాలను తెలియజేయడంతో పాటు పేదలు పడే ఇతివృత్తాలను ఎంచుకుని తన కళారూపాల్లో చెప్పేవారని గుర్తు చేశారు. అనేక మంది కళాకారులను తయారు చేసిన కళామ్మతల్లి ముద్దుబిడ్డ రాజారావు అని కొనియాడారు. రాష్ట్ర ఉపాధ్యక్షులు గాదె సుబ్బారెడ్డి మాట్లాడుతూ రాజారావు ఒకపక్క పేదలకు డాక్టర్‌గా పేదలకు వైద్యలందిస్తూనే మరోపక్క సమాజంలో జరుగుతున్న దోపిడీని దుర్మార్గాన్ని ఇతివృత్తాలు చేసుకుని ప్రజల్ని చైతన్యవంతం చేశారని కొనియాడారు. పాటను ప్రజా ఆయుధంగా మలిచిన ఘనత ఆయనకే దక్కుతుందన్నారు. కళారూపాలను ప్రదర్శిస్తున్న సమయంలో పోలీసులు అరెస్టు చేసి ఆయన్ను చిత్రహింసలకు గురి చేసినా పోలీసులు ఒక్క రహస్యం కూడా రాబట్టలేకపోయారని తెలిపారు. సిపిఎం రూరల్ కార్యదర్శి దొంతిరెడ్డి వెంకటరెడ్డి, జానపద వృత్తికళాకారుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఎ.జగన్, సిపిఎం పట్టణ కార్యదర్శి బూరుగ వెంకటేశ్వర్లు, కార్యదర్శి వర్గ సభ్యులు కొట్టె కరుణాకరరావు, తాడేపల్లి సుందరయ్య సాంస్కృతిక సేవా సమితి కన్వీనర్ గాదె సుబ్బారెడ్డి మాట్లాడుతూ మతతత్వ బిజెపి ఫాసిస్టు పాలన ముందుకొచ్చిన నేటి తరుణంలో రాజారావు లేని లోటు తీరనిదన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లడమే ఆయనకు అర్పించే ఘనమైన నివాళి అని అన్నారు. సనాతన ధర్మంపై తమిళనాడు మంత్రి ఉదయనిధి స్టాలిన్ చేసిన వ్యాఖ్యలపై బిజెపి, ఆర్ఎస్ఎస్ చేస్తున్న రగడ మానుకోవాలన్నారు. స్టాలిన్ చేసిన వ్యాఖ్యలను మేధావులు, అభ్యుదయవాదులు, ప్రజలందరూ మద్దతు ఇవ్వాలని కోరారు. కార్యక్రమంలో విజయవాడ ఎంబివికె బాధ్యులు యువి రామరాజు, ఎస్.ముత్యాలరావు, కె.వెంకటయ్య, టి.నాగేశ్వరరావు, ఎన్.దుర్గారావు, ఎస్‌కె బాషా, ప్రభాకర్, అంజిరెడ్డి, కె.సుబ్బారావు, కొండబాబు, శ్రీను, చిన్నమ్మాయి పాల్గొన్నారు.

ప్రజాశక్తి- గుంటూరు

ప్రజానాట్యమండలి వ్యవస్థాపకులు గరికపాటి రాజారావు సాహిత్య కషిని కొనసాగించాలని గుఱ్ఱం జాషువా విజ్ఞాన కేంద్రం మేనేజింగ్ ట్రస్టీ పాశం రామారావు అన్నారు. శుక్రవారం గరికపాటి రాజారావు వర్ధంతి సందర్భంగా బ్రాడిపేటలోని ప్రజానాట్యమండలి జిల్లా కార్యాలయంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పాశం రామారావు మాట్లాడుతూ ప్రజానాట్యమండలిని ఏర్పాటు చేసి 'కళ కళకోసం కాదని, కళ ప్రజలకోసం' అని సాటిచెప్పి ప్రజల్లో నాటికలు, కళలు, సాహిత్యం ద్వారా చైతన్యం తీసుకొచ్చారని అన్నారు. ప్రజలు ఎదుర్కొనే సమస్యలపై కళారూపాలు రూపొందించి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మొత్తం ప్రదర్శించారన్నారు. ఆయన రూపొందించిన నాటికలో ప్రధానమైనది 'మా భూమి' తర్వాత కాలంలో సినిమాగా కూడా వచ్చిందని చెప్పారు. డాక్టరుగా అతి తక్కువ ఫీజులతో ప్రజలకు వైద్యం అందించారని, నేటి రాజకీయ పరిణామాల నేపథ్యంలో సాహిత్య రంగంలో ఎంతో కృషి చేయాల్సి అవసరం వుందని అన్నారు. కళలు, సాహిత్యం ద్వారా ప్రజల్లో చైతన్యం పెంపొందించటమే ఆయని ఇచ్చే నిజమైన నివాళి అన్నారు. కార్యక్రమంలో ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు ఎస్.పద్మ, సిఐటియు నాయకులు కె.నళినీకాంత్, ముత్యాలరావు, బి.లక్ష్మణరావు, ఎస్.కె. ఖాశింవలి, ఖాశింషహీద్, ఎస్.ఎఫ్.ఐ జిల్లా కార్యదర్శి ఎం.కిరణ్, డివైఎఫ్ఐ జిల్లా కన్వీనర్ వై.కష్ణకాంత్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి - ఫిరంగిపురం

మండలంలోని పొనుగుపాడులో శుక్రవారం సభ నిర్వహించారు. రాజారావు చిత్రపటానికి ప్రజానాట్య మండలి గ్రామ అధ్యక్షులు క్రోసూరు వెంకట్రావు పూలమాలవేసి నివాళులర్పించారు. జిల్లా నాయకులు మస్తాన్‌వలి మాట్లాడుతూ కళ కళ కోసం కాదు కళ ప్రజల కోసమని రాజారావు నిరూపించారన్నారు. నటుడుగా, ప్రయోక్తగా, అనేక కళారూపాల ద్వారా తన జీవితాంతం ప్రజలను చైతన్యవంతం చేశారని అన్నారు. సినీ ప్రపంచానికి జగ్గయ్య, గుమ్మడి, జమున, కృష్ణ, నాగభూషణం, అల్లూ రామలింగయ్య తదితరులను అందించారని గుర్తుచేశారు. రాజారావు ఆశయాలను నేటి కళాకారులు కొనసాగించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పి.కోటేశ్వరరావు, కె.సుబ్బారావు, జి.కోటేశ్వరరావు, జివి రావు, టి.పి పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్

కొలనుకొండలో ప్రజానాట్య మండలి జిల్లా నాయకులు కంచర్ల కాశయ్య అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో ఇప్టా జాతీయ కార్యదర్శి గని మాట్లాడారు. ప్రజా పోరాటాలకు కళాకారులు వెన్నంటి ఉండాలని, అంతరించిపోతున్న కళలను బతికించుకోవాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజలను చైతన్యవంతం చేయాలని పిలుపునిచ్చారు. జి.సాంబిరెడ్డి, టి.వెంకటయ్య, చిన్నసత్యనారాయణ, జి.వెంకయ్య, బి.శ్రీనివాసరావు, ఎస్.శ్యామ్, ఎస్.అనిల్ పాల్గొన్నారు.

ఎస్ఐ అభ్యర్థులకు మళ్లీ ప్రారంభమైన దేహదారుఢ్య పరీక్షలు

ప్రజాశక్తి -గుంటూరు సిటీ

వర్షాల కారణంగా వాయిదాలు పడుతున్న దేహదారుఢ్య పరీక్షలు గురువారం పున:ప్రారంభమయ్యాయి. గుంటూరు రేంజ్‌కు సంబంధించి ఎస్సై ఉద్యోగాల ప్రాథమిక రాత పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులకు గుంటూరు పోలీసు పెరేడ్ గ్రౌండ్స్‌లో దేహదారుఢ్య పరీక్షలు నిర్వహించారు. 650 మంది అభ్యర్థులకు గాను 304 మంది అర్హత సాధించారు. ధ్రువపత్రాల పరిశీలన అనంతరం బయోమెట్రిక్, ఎత్తు, ఛాతి వంటి ఫిజికల్ మెజర్మెంట్ తోపాటు, ఫిజికల్ ఎఫిషియన్సీ టెస్ట్‌లు 1600, 100 మీటర్ల పరుగు, లాంగ్ జంప్ పరీక్షలు నిర్వహించారు. 7 తేదీన వాయిదా పడిన పరీక్షలు ఈనెల 21 జరుగుతాయని గుంటూరు రేంజ్ ఐజి పాల్‌రాజు తెలిపారు.

ఏటా 12 శాతం మందికి మూత్రపిండాల్లో రాళ్లు

కిడ్నీలో రాళ్ల సమస్య పరిశోధనపై 'చలపతి' ప్రొఫెసర్ పుస్తక ప్రచురణ

పుస్తకాన్ని ఆవిష్కరిస్తున్న వైవి ఆంజనేయులు, ఈశ్వర్‌టోని, నాదెండ్ల రామారావు తదితరులు

ప్రజాశక్తి - గుంటూరు

ప్రతి ఏటా దేశ జనాభాలో 12 శాతం మంది మూత్రపిండంలో రాళ్ల సమస్యతో సతమతం అవుతున్నారని, దీన్ని సకాలంలో గుర్తిస్తే శాశ్వత నష్టం కలగకుండా, ఆపరేషన్ అవసరం లేకుండా ప్రాకృతిక మూలికల ద్వారా నివారణ పొందొచ్చని చలపతి ఫార్మసీ కాలేజీ ఫార్మకాలజీ విభాగాధిపతి ప్రొఫెసర్ డి.ఈశ్వర్ టోని అన్నారు. 'యూరోలిథియాసిస్ – ఎ ప్రీ క్లినికల్ స్టడీ' అంశంపై పుస్తకం ప్రచురణ సందర్భంగా లాంలోని చలపతి ఫార్మసీ కాలేజీలో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమానికి ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ నాదెండ్ల రామారావు అధ్యక్షత వహించి మాట్లాడారు. మూత్రపిండంలో రాళ్లు తరచుగా మూత్రం కేంద్రీకృతమై ఉన్నప్పుడు ఖనిజాలు, స్పటికీకరణ వల్ల ఏర్పడి మూత్ర నాళాల్లో ఏ భాగాన్నయినా ప్రభావితం చేయవచ్చని అన్నారు. ఇటువంటి పరిస్థితులపై దీర్ఘ పరిశోధన చేసిన ఫలితంగా కొనుగొన్న సమాచారాన్ని ఈ పుస్తకంలో పొందుపర్చినట్లు తెలిపారు. ప్రొఫెసర్ ఈశ్వర్ టోని మాట్లాడుతూ మూత్ర నాళంలో నొప్పి తీవ్రంగా ఉండడం, మూత్ర విసర్జన చేయడంలో ఇబ్బంది, కదలకుండా కూర్చులేకపోవడం వంటి వాటిని సంకేతాలుగా భావించి వైద్యుణ్ణి సంప్రదించాలని సూచించారు. డీ హైడ్రేషన్, ఊబకాయం, జీర్ణ వ్యాధులు లాంటివి మూత్ర పిండంలో రాళ్లు ఏర్పడడానికి కారణాలు కావొచ్చని చెప్పారు. రాళ్ల పరిమాణాన్ని గుర్తించడానికి, అంచనా వేయడానికి ఆల్ట్రాసౌండ్, సిటీస్కాన్ లేదా ఎక్స్‌రే వంటి ఇమేజింగ్ అధ్యయనాలు ఎంతగానో తోడ్పతాయని వివరించారు. న్యూరాలజీ, నెఫ్రాలజీ పరిశోధనల్లో జంతు అధ్యయనాలు అంతర్లీన అంశాలనైన రాళ్ల నిర్మాణం, నివారణ, ప్రమేయం, చికిత్స కనుగొనటానికి ఉపయోగపడతాయని, సహజసిద్ధ ప్రకృతి మూలికల సహాయంతో దుష్ప్రభావాలేమీ లేని చికిత్సను అందించటమే లక్ష్యంగా ఇటువంటి జంతు ప్రయోగాల ద్వారా తొలిదశలో ప్రాథమిక ప్రయోగాలు చేసి విజయం సాధించి ప్రక్రియానుసారంగా కొనుగొన్న సమాచారాన్ని పుస్తకంలో పొందుపరిచినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రొఫెషర్ ఈశ్వర్‌టోనిని చలపతి విద్యాసంస్థల అధినేత వైవి ఆంజనేయులు, ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ నాదెండ్ల రామారావు సత్కరించారు.

కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న డాక్టర్ గీత హాసంతి, సాయికుమార్, విద్యార్థినులు

16,17 తేదీల్లో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర గర్ల్స్ కన్వెన్షన్

జయప్రదం కోసం ప్రముఖుల ద్వారా కరపత్రం ఆవిష్కరణ

ప్రజాశక్తి - సత్తెనపల్లి

ఈనెల 16 17 తేదీల్లో జరిగే ఎస్ఎఫ్ఐ రాష్ట్ర గర్ల్స్ కన్వెన్షన్‌ను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కోట సాయికుమార్ కోరారు. ఈ మేరకు కరపత్రాన్ని గీత హాస్పిటల్ అధినేత డాక్టర్ గీత హాసంతి, లయోలా ఇంజినీరింగ్ కాలేజ్ డైరెక్టర్ ఈ వంశీకష్ణారెడ్డి, వంద కాలేజ్ డైరెక్టర్ గంగారపు అనూష, కౌలు రైతు సంఘం ఉపాధ్యక్షులు పెండ్యాల మహేష్ శుక్రవారం ఆవిష్కరించారు. డాక్టర్ గీత హాసంతి మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ 57 ఏళ్లకు పైగా అధ్యయనం పోరాటం నినాదాలతో, చదువుకునే ప్రతి ఒక్కరికీ ఉచిత విద్య అందించాలని ఎన్నో పోరాటాలు చేస్తోందని అన్నారు. ఈ నెల 16, 17 తేదీల్లో సత్తెనపల్లి మండలం ధూళిపాళ్ల లయోలా ఇంజినీరింగ్ కాలేజీలో జరిగే రాష్ట్ర గర్ల్స్ కన్వెన్షన్‌ను జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు అమూల్య, ప్రసాదు, గోవింద్, విద్యార్థులు పాల్గొన్నారు.